నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
శుక్రవారం 08 ఆగస్టు 2025
పేజీలు - 08





## ప్రత్యేక శ్రద్ధతో....
# పీ4 అమలు

**కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కావేటి విజయానంద్ సమీక్ష**



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్** : జిల్లాలో పీ-4 పథకానికి సంబంధించి నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బంగారు కుటుంబాల మ్యాపింగ్,దత్తత ప్రక్రియను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు జేసి అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. వీసీ ద్వారా రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ4 పాలసీ,గ్రామ సభలు అసెస్మెంట్ సర్వేలు, వంటి అంశాలపై జిల్లా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు. పి 4 బంగారు కుటుంబాల దత్తత, మండలాల దత్తత,గ్రామాల దత్తత, ఆర్థిక అవసరాలు తీర్చే విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందన్నారు.ఆగస్టు 15 తేదీ నాటికి 15లక్షల బంగారు కుటుంబాలు గుర్తించడానికి లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటికీ 10.10 లక్షల బంగారు కుటుంబాలు, మార్గదర్శులను 1.12 లక్షలు ..మిగతా 2పేజీలో

## ఇద్దరు అంతర్‌జిల్లా ...
# దొంగలు అరెస్టు

**ఒక బైకు, ఒక తుపాకీ, స్వాధీనం**

**60 లక్షలు విలువ చేసే అర్ధ కేజీ బంగారు, 10 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**




2లో



# అదే..టెన్షన్!

- పులివెందులలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితి
- ఘర్షణల నేపథ్యంలో 215 మందిపై కేసులు నమోదు
- ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద ఎంపీ వైయస్.అవినాష్, ఎస్వీ సతీష్‌రెడ్డిపై కేసు
- ఫోన్‌లో బెదిరించారని వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డిపై కూడా..
- పులివెందులకు వచ్చే మూడు రహదారుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు
- సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ పికెట్.. చెక్‌పోస్టులు
- పోలీస్ ఉన్నతాధికారుల మకాం

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

**జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో పులివెందులలో హైటెన్షన్ కొనసాగుతూనే ఉంది. వరుసగా రెండు రోజుల పాటు ఘర్షణలు జరగడంతో ఎప్పుడు ఎం జరుగుతుందోనన్న ఆందోళన సామాన్య ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఘర్షణలకు సంబంధించి 215 మందిపై నాలుగు కేసులు నమోదయ్యాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీ పోలీస్ బందోబస్తు కొనసాగుతోంది. పోలీస్ ఉన్నతాధికారులు పులివెందులలోనే మకాం వేశారు. జడ్పీటీసీ స్థానం కోసం టీడీపీ - వైసీపీ హెూరాహెూరీ పోరాడుతున్నాయి. ఇలా అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ స్థాయిలో పోరాడటం ఇదే మొదటిసారి. జిల్లా టీడీపీ నేతలందరూ నియోజక వర్గ ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి(బీటెక్ రవి) ఆధ్వర్యంలో పులివెందులలోనే మకాం వేశారు. వారికి మద్దతుగా విజిటింగ్ లీడర్స్ వచ్చిపోతున్నారు. ఎంపీ వైయస్. అవినాష్ సారధ్యంలో జిల్లా వైసీపీ నేతలు పులివెందులకు చేరుకున్నారు. రెండు పార్టీల నుంచి ప్రచారం ముమ్మరంగా సాగుతోంది.**

పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక టీడీపీ - వైసీపీలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది. ఎలాగైనా ఈ స్థానాన్ని సాధించి పైచేయి సాధించాలని రెండు పార్టీల అగ్రనేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలో రెండు పార్టీల నేతలమధ్య ఆధిపత్యపోరు తారాస్థాయికి చేరింది. ఘర్షణలు.. దాడులు జరుగుతున్నాయి. రెండు రోజులు ఘర్షణలు జరిగాయి. వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడి చేయడంతో వైసీపీ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుంది. పులివెందుల ఘటనను, టీడీపీ నేతల దాడిని రాష్ట్ర గవర్నర్ దృష్టికి తీసుకెళ్తోంది. అయితే పోలీసులు రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలపై నాలుగు కేసులు నమోదు చేశారు. బుధవారం పులివెందుల మండలం నల్లగొండవారిపల్లె గ్రామంలో టీడీపీ -వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. అయితే టీడీపీకి చెందిన ధనుంజయ అనే వ్యక్తిని కులం పేరుతో దూషించి, దాడి చేశారనే పిర్యాదు మేరకు ..మిగతా 2పేజీలో

## పట్టపగలే ...
# చోరీకి యత్నం..



**దాడిలోరైతుకు తీవ్ర గాయాలు**

**మెరుగైన చికిత్స కోసం కర్నూల్ కు తరలింపు**

**పాత నేరస్తుడుతిమ్మారెడ్డి మహమ్మద్ రఫీగా గుర్తింపు**

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** పట్టపగలే టంగుటూరు గ్రామంమెయిన్ రోడ్ లోని ఇంట్లో చోరీకి యత్నించిన సంఘటనలో రైతు నంద్యాల వెంకటసుబ్బయ్య తీవ్రంగా గాయపడ్డాడు ఈ సంఘటనపై గ్రామంలో చర్చనీయాంశంగా మారింది ఈ సంఘటన మండల వ్యాప్తంగా దావణ మల వ్యాపించింది పట్టపగలే చోరీ సంఘటన ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది రాజుపాళెం మండలం ..మిగతా 4పేజీలో

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
శుక్రవారం 08 ఆగస్టు 2025

## శ్రావణం శుభప్రదం నేడు వరలక్ష్మి వ్రతం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం. వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య. హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు. ఈ పూజలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు. ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు. ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ముఖ్యంగా మంచి భర్త, కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు. ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. శ్రావణ మాసంలో మహిళలు శ్రావణ మంగళ గౌరీ వ్రతం, వరలక్ష్మీ వ్రతం రుపుకుంటారు. భక్త శ్రద్ధలతో ఈ వ్రతాలను ఆచరించడం వలన శుభ ఫలితాలను పొందవచ్చు. అమ్మవారి అనుగ్రహం ఉంటుంది. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతం చేసుకోవాలి.

## ప్రతిభగల క్రీడాకారులు శిక్షణ

### ఆంధ్ర జూనియర్ బాలుర శిక్షణా శిబిరం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని వైయస్సార్ ఇంటిగ్రేడ్ స్పోర్ట్స్ అకాడమీలో నాలుగు రోజులపాటు ఆంధ్ర జూనియర్ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు కడప హాకీ జనరల్ సెక్రెటరీ శేఖర్ తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో రాష్ట్ర నలుమూలల నుంచి ప్రతిభగల క్రీడాకారులు శిక్షణ శిబిరంలో పాల్గొంటారన్నారు. శిక్షణ అనంతరం జలంధర్ లో నిర్వహించే 15వ బాలుర హాకీ ఇండియా ఛాంపియన్షిప్ లో ఇండియా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన తెలిపారు. శిక్షణా శిబిరం నిర్వహించేందుకు అవకాశం కల్పించిన స్పోర్ట్స్ అథారిటీ ఆంధ్ర ప్రదేశ్, హాకీ ఆంధ్రప్రదేశ్‌కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సంక్షేమ పథకాలను అమలు కూటం ప్రభుత్వంనే సాధ్యం

### తెలుగుదేశం యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** సంక్షేమ పథకాలు అమలు చేయాలన్న ఒక కూటమి ప్రభు త్వం తోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకులు కానాల మల్లికార్జున్రెడ్డి పేర్కొన్నారు. మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచనలతో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రేకులకుంట పంచాయతీలోని వివిధ గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ మాలేపాటి సుబ్బారావు,యువ నాయకులు మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక సంక్షేమలో ఉన్న సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి పదంలో తీసుకెళ్లాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సాధ్యమని, సంక్షేమ పథకాల అమలు కూటమి ప్రభుత్వాన్ని సాధ్యమని అన్నారు. ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పుట్టాల శివయాదవ్, మాజీ ఉప మండలాధ్యక్షుడు భూతప్ప నాయుడు,కొండా ఓబయ్య, వెంకటేష్ నాయుడు,తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదే..టెన్షన్!

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ నేతలు వేల్పుల రామలింగారెడ్డి(వేల్పుల రాము), హేమాద్రితో సహా 50 మందిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. కాగా వేల్పుల రాము, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై టీడీపీ కార్యకర్తలు దాడి చేశా రు. ఇరువురికి తీవ్ర రక్తగాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో వేల్పుల రాము ఇచ్చి న ఫిర్యాదు మేరకు బీటెక్ రవీ సోదరుడు టీడీపీ నాయకుడు మారెడ్డి జయభారత్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డితో సహా 16 మందిపై కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్‌పై దాడి అనంతరం పులివెందుల వైసీపీ క్యాంపు కార్యాలయం నుంచి పోలీసు స్టేషన్ వరకు ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్యర్యంలో వైసీపీ నేతలు భారీ సంఖ్యలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యం లో ర్యాలీలు చేయడానికి అనుమతి తీసుకోలేదనే కారణంతో.. ఎంపీడీవో కృష్ణమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎంపీ అవి నాష్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డితో సహా 150 మం ది వైసీపీ నాయకులపై పులివెందుల పోలీసులు ఎన్నికల ఉల్లంఘనల కింద కేసు లు నమోదు చేశారు. అదేవిధంగా ఇటీవల వైసీపీ నుంచి టీడీపీలో చేరిన విశ్వనాథెడ్డిని ఫోన్లో బెదిరించారనే ఆరోపణలతో వైసీపీకి చెందిన నలుగురిపై కేసులు నమోదు అయ్యాయి. ఎంపీ అవినాష్ తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డితోపాటు ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి, తుమ్మలపల్లికి చెందిన గంగాధర్ రెడ్డిపై కేసులు నమోదు చేశారు. మరోవైపు పులివెందుల పట్టణంతో పాటు నల్లపురెడ్డిపల్లి, నల్లగొండవారిపల్లె, ఎర్రబల్లి వంటి కీలక పంచాయితీల్లోనూ పోలీస్ పికెట్ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. టీడీపీ – వైసీపీ శ్రేణులు కవ్వింపు చర్యలకు దిగే అవకాశం ఉండటంతో పోలీస్ ఉన్నతాధికారులు పులివెందులలోనే మకాం వేసి బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. పులివెందుల పట్టణానికి వచ్చే మూడు మార్గాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. అన్ని వాహనాలను క్షణంగా తనిఖీ చేస్తున్నారు. వీటితో పాటు కీలక ప్రాంతాల్లో కూడా ఆరు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

**నేతల విస్తృత ప్రచారం..**

జిల్లాలోని టీడీపీ – వైసీపీ కీలక నేతలందరూ పులివెందుల బాటపట్టారు. నియోజక వర్గ ఇంఛార్జి బీటెక్ రవికి అండగా జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి, జమ్మలమడుగు భూపేష్‌రెడ్డి వంటి నేతలు పులివెందులలో మకాం వేశారు. టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డికి మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. అదేవిధంగా పలువురు విజిటింగ్ లీడర్లు వచ్చి ప్రచారం నిర్వహించి వెళ్తున్నారు. ఇక వైసీపీ ఎంపీ ఆవినాష్ సారథ్యంలోనే ఆపార్టీ నేతలందరూ పని చేస్తున్నారు. ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ డీసీఎం అంజాద్‌బాషా, కడప నగర మేయర్ సురేష్‌బాబు, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి తదితర నేతలు పులివెందుల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇలా జిల్లా రాజకీయం మొత్తం పులివెందులకు మారింది. బుధవారం ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్‌పై దాడితో పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక రాష్ట్రస్థాయికి చేరింది. ఈ దాడి వ్యవహారాన్ని వైసీపీ నేతలు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించారు. అయితే మొదటి సారి ఒక జడ్పీటీసీ స్థానం కోసం టీడీపీ – వైసీపీలు నువ్వా?..నేనా? అన్నట్లు పోరాడుతున్నాయి.

# ఇద్దరు అంతర్‌జిల్లా దొంగలు అరెస్టు

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** ఒక బైకు, ఒక నాటు తుపాకి సాయంతో జిల్లా నలుమూలల వరుస దొంగతనాలకు పాల్పడుతూ ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు, కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గురువారం వివరాలను వెల్లడించారు, కడప జిల్లాలో పలు ప్రాంతాలలో దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్, ఆధ్వర్యంలో బద్వేల్ రూరల్ సిఐ నాగభూషణం, మైదుకూరు ఇన్స్పెక్టర్ రమణారెడ్డి బద్వేల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్ వారి సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు, పోలీసుల నిఘా పెరగడంతో దొంగలు రూట్ మార్చి గతంలో వారికి అలవాటు ఉన్న ఎర్రచందనం స్మగ్లింగ్ చేయడం ప్రారంభించినారు, ఈ క్రమంలో నిందితులు గోపవరం మండలం పి పి కుంట సమీపంలోని చెలిమికుంట అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను నరికి వాటిని కర్ణాటక ప్రాంతంలోని కటికనహల్లికి అక్రమ రవాణా చేస్తున్నారనే ఖచ్చితమైన సమాచారం మీద బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణ్ ఆధ్వర్యంలోని ప్రత్యేక టీం ముద్దాయిలు ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుండి ఎర్రచందనం రవాణా చేయడానికి ఉపయోగించిన ఒక బొలెరో వాహనం నాలుగు ఎర్రచందనం దుంగలు ఒక నాటు తుపాకీ స్వాధీనం చేసుకోవడం అయినదని తెలిపారు, పోలీసుల విచారణలో గత నేర చరిత్ర కలిగిన వ్యక్తులను విచారించగా వారిలో అట్లూరు మండలం చెన్నంపల్లి మిట్టకు చెందిన గుమ్మళ్ళ వెంకటసుబ్బయ్య (37), బద్వేల్ గౌరీ శంకర్ నగర్‌కు చెందిన నూతి వెంకటసుబ్బయ్య (30) గా పేర్కొన్నారు , వారి వద్ద నుంచి సుమా, 60 లక్షలు విలువచేసే అర్ధ కేజీ బంగారు 10 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు, ఈ ఇద్దరు జిల్లాలో గత రెండు సంవత్సరాల నుండి పోరుమామిళ్ల బి కోడూరు మైదుకూరు, బద్వేల్ టౌన్ కలసపాడు, ఖాజీపేట కాశినాయన, దువ్వూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళం వేసిన ఇళ్లపై పగులు రెక్కీ చేసి రాత్రి సమయాలలో తాళాలు పగలగొట్టి విలువైన బంగారు వెండి ఆభరణాలు నగదు దోచుకు వెళ్లడం జరిగిందని అన్నారు, ఇళ్ళల్లో తక్కువ మొత్తంలో బంగారు ఆభరణాలు లభించడం వల్ల లాభం లేదు అనుకొని నిందితులు కడప, నెల్లూరు, అన్నమయ్య, సత్యసాయి కాకినాడ జిల్లాలో సుమారు పదుల సంఖ్యలలో తాళం వేసిన బంగారు షాపులపై టార్గెట్ చేసుకొని



పగులు రెక్క చేసి రాత్రి సమయాలలో తాళాలు పగలగొట్టి లక్షల రూపాయల వెండి, బంగారు ఆభరణాలను దోచుకెళ్ళవారని అన్నారు, అంతేకాకుండా వీరు లంక మల్ల అడవుల్లో నాటు తుపాకితో జంతువులను వేటాడి చంపి వాటి మాంసంతో విందు చేసుకునే వారిని అన్నారు, నిందితులు ప్రస్తుతం అరెస్టయినా ఇద్దరు దొంగలు ఒకరైన గుమ్మల్ల వెంకటసుబ్బయ్య మీద గతంలో సుమారు 28 ఎర్రచందనం అక్రమ రవాణా కేసులు, 38 దొంగతనం కేసులు ఉన్నాయన్నారు, గతంలో ఇతని మీద పీడీ యాక్ట్ పైన జైలుకు వెళ్లొచ్చాడని అన్నారు ఇద్దరు పైన పిడి యాక్ట్ కేసు నమోదు చేసి జైలుకు పంపుతున్నట్లు తెలిపారు, నిందితులను పట్టుకోవడానికి కృషిచేసి వారి వద్ద నుండి చోరీ సొత్తును రికవరీ చేసిన మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్,బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణ్ మైదుకూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి,బద్వేల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్, మైదుకూరు ఎస్సై చిరంజీవి, బ్రహ్మంగారిమఠం ఎస్సై శివప్రసాద్ మరియు సిబ్బందిని ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రశంసా పత్రంతో ప్రత్యేకంగా అభినందించారు,

# ప్రత్యేక శ్రద్ధతో పీ4 అమలు

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించి 67% పూర్తయిందని ఈ సందర్భంగా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. మిగిలి ఉన్న లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలన్నారు.ఎన్టీఆర్ బరోసా పెన్షన్, రెవెన్యూ సేవలు,వైద్య సేవలు,దేవాలయాలు సేవలు వంటి ప్రభుత్వ పథకాలు సేవలపై ఐ వి ఆర్ ఎస్, ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ప్రజాస్పందనపై ఆయా జిల్లాల వారిగా సమీక్షలు చేసి పాజిటివ్ పర్సెప్షన్ పెంచాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.జిల్లాలలో పారిశ్రామిక అభివృద్ధి కి అవరోధాలు రాకుండా అందుకు సంబంధించిన ఎన్ ఓ సిలు,ఇతర రెవెన్యూ అంశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు.యూరియా పంపిణీ లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

**గ్రామసభల ద్వారా సర్వే పూర్తి చేయండి...**

వీసి అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ....జిల్లాలో గ్రామ సభల ద్వారా నిర్వహిస్తున్న అసెస్మెంట్ సర్వే త్వరతగతిన పూర్తి అవ్వాలన్నారు. డాక్యుమెంట్సు అప్లోడ్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, పీ4 పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు, గ్రామ సభలు వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో యూరియా లో పంపిణీ లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ పతక నగదు జమ కావాలని ఈ అంశంలో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు.ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,సీపీవో హాజరతయ్య,పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఏం శ్రీనివాసమూర్తి, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, వ్యవసాయశాఖ జేడీ చంద్రబాబు, డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడు కొండలు,పర్యాటక శాఖ అధికారి సురేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు శ్రీ అన్నపూర్ణ క్షేత్రంలో శ్రావణ పౌర్ణమి వేడుకలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని రామచంద్రయ్య కాలనీలో వెలసిన శ్రీ అన్నపూర్ణ నిత్యాన్నదాన క్షేత్రం నందు ఈ నెల 9 వ తేదీన శ్రావణ పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ సంస్థాపకులు, ధర్మకర్త గండ్లూరి నారాయణరావు తెలిపారు. శ్రావణ పౌర్ణమి నాటికి క్షేత్రంలో శ్రీ అన్నపూర్ణాదేవి అమ్మవారు వెలసి 33 సంవత్స రాలు నిండుతుందన్నారు. ఈ శుభసందర్భంలో అమ్మవారికి విశేష పూజలు జరుగుతాయన్నారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు 'శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం' జరుగుతుందన్నారు. భక్తుల కోరికలు తీర్చే ఆ విష్ణుదేవుని పూజలో పాల్గొనదలచినవారు కనీసం ఒకరోజు ముందుగా ఆలయ మేనేజరువద్ద వారి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. క్షేత్రంలోని దేవదేవుడు శ్రీ జ్ఞానేశ్వరస్వామి పంచామృతాభిషేకము మీరు స్వయంగా 'శివలింగాన్ని' స్పృశించి అభిషేకం చేసుకొనే అవకాశం కల్పించామని చెప్పారు. ఇతర దేవతామూర్తులను, అభయప్రద ఆంజనేయస్వామినీ, శిరిడిసాయినాథుడు, కడప అవధూత గొలగమూడి వెంకావధూత, సమర్థ నారాయణ మహరాజు లను దర్శించి తరించాలన్నారు. భక్తులందరికీ ఉదయం 11.30 గం?ల నుండి "ప్రసాద వినియోగం" జరుగుతుందన్నారు.

## గ్రామాల్లో పరిశుభ్రతను పాటించండి

### డీఎల్ పీవో నూర్జహాన్




**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలోని గ్రామాల్లో పరిశుభ్రతను పాటించాలని జమ్మలమడుగు డివిజనల్ పంచాయతీరాజ్ ఆఫీసర్ నూర్జహాన్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన దువ్వూరుతో పాటు ఇడమడక గ్రామ పంచాయతీలలో ఉన్న చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలను ఈవోపిఆర్డీ హరికృష్ణ యాదవ్ తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎక్కడపడితే అక్కడ చిత్త వేయకుండా చెత్త బండ్లను వీధి వీధికి తీసుకెళ్లాలని అంబాసిడర్లకు సలహాలు సూచనలు ఇచ్చారు. గ్రామాలలో చెత్త పేరుకు పోవడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజలకు జబ్బులు బారిన పడే అవకాశం ఉందన్నారు. ఖచ్చితంగా చెత్త ఉండే చోట చెత్తను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆమె సూచించారు. పంచాయతీ సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే దువ్వూరు గ్రామపంచాయతీలో రికార్డులను ఆమె తనిఖీ చేశారు . ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డీ హరికృష్ణ, దువ్వూరు సర్పంచ్ దండు చెన్నరాయుడు, గ్రామపంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటమి భయంతో టిడిపి అరాచకాలు

### వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ ఇస్మాయిల్



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో ఓటమి భయంతో టిడిపి అరాచకాలకు పాల్పడుతుందని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ అన్నారు. ఓటమి భయంతో టిడిపి చేస్తున్న అరాచకాలకు వైసీపీ నాయకులే కాదు కార్యకర్తలు కూడా భయపడరన్నారు. నల్లగొండువారిపల్లెలో మాపార్టీకి చెందిన మద్దతుదారుల పలు వాహనాలు ధ్వంసం చేసి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వేల్పుల రాములను గాయపరచడం కక్ష్యపూరిత రాజకీయానికి నిదర్శమని విమర్శించారు. పులివెందుల గడ్డ జగన్ అడ్డా అని కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని వారు ఎలాంటి కుటిల యత్నాలు ప్రదర్శించినా ఎన్ని రకాలుగా ప్రయత్నించినా వైసీపీ గెలుపును ఆపలేరన్నారు. జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపీ వైఎస్.అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో గడిచిన ఎన్నికల తరువాత వైసీపీ గతంలో కన్నా జిల్లాలో రెండింతలు భలోపేతం అయిందని దాన్ని జీర్ణించుకోలేక కూటమి నాయకులు కక్ష్యపూరిత రాజకీయాలకు తెరతీశారని, అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని గుర్తించుకోవాలని హితవు పలికారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపుకు పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక మొదటిమెట్టు అని జోస్యం చెప్పారు.

# రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులది కాదా?

### ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి – వైఎస్ఆర్సిపి రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బద్వేలు నియోజకవర్గ యువ నాయకులు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ ఈనెల 12న పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక నేపథ్యంలో టీడీపీ గూండాలు వైయస్సార్సీపీ నాయకుల మీద దాడులకు పాల్పడడంబాధాకరమన్నారు. రాష్ట్రంలో పదుల సంఖ్యలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు ఖాళీగా ఉన్నప్పటికీ అన్నింటికీ ఎన్నికలు నిర్వహించకుండా కేవలం రాజకీయ ఉనికి కోసం చంద్రబాబు ఏరికోరి కడప జిల్లాలో రెండు జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహణకు నోటిఫికేషన్ విచారణ. చుట్టుపక్కల జిల్లాలకు చెందిన టీడీపీ గూండాలను పులివెందులలో మోహరించి అధికారాన్ని అడ్డం పెట్టుకుని వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలే లక్ష్యంగా దాడులకు తెగబడుతున్నారు. పులివెందులలో గెలిచామని ప్రచారం చేసుకోవడానికి చంద్రబాబు అనుక్షణం అలజడి సృష్టిస్తున్నారు. వైయస్సార్సీపీకి చెందిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, పులివెందుల మండల నాయకుడు వేల్పుల రాముల మీద దాడులకు తెగబడ్డారు. ప్రచారం ముగించుకుని కారులో వస్తున్న మా నాయకులను టీడీపీ గూండాలు 30 కార్లతో ముందూ వెనుకా నిర్బంధించి, మా నాయకుల కారును వెంబడించి ధ్వంసం చేసి, వారిని కారు నుంచి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వేల్పుల రాము లను బయటకు లాగి వారిపై కత్తులు, కర్రలతో దాడులు చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు. పథకం ప్రకారం ఈ దాడి జరుగుతోందని, అర కిలో మీటర్ దూరంలో ఉన్న పోలీసులకు ముందే తెలుసునని, కానీ వారు అడ్డుకునే ప్రయత్నం చేయలేదన్నారు. తల పగిలి ప్రాణాపాయస్థితిలో ఉన్న వేల్పుల రాము, గాయాల పాలైన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ లను ఆస్పత్రికి తరలించడానికి మాత్రం వచ్చారన్నారు. మేమే ఆస్పత్రిలో చేర్చామని చెప్పుకుంటున్న పోలీసులను నేను సూటిగా ప్రశ్నిస్తున్నా ఎన్నికలను టీడీపీ నాయకులు ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారో పోలీసులకు తెలియదా? మా నాయకుల మీద దాడులకు తెగబడతారని, ప్రచారానికి వచ్చిన వైయస్సార్సీపీ నాయకులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులది కాదా? ఊరూరా షాడో పార్టీలు పెట్టాలి కదా? అని ఆయన ఘాటుగా స్పందించారు.



## అరటి పంటను నరికారని కేసు నమోదు

**కలసపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని శంకవరం గ్రామానికి చెందిన సోమిరెడ్డి కొండయ్య 70 సం శంఖవరం తన సొంత పొలంలో నాలుగు ఎకరాల అరటి పంటను సాగు చేసుకుంటూ ఉండగా ప్రస్తుత పంట కాపుకు వచ్చింది అని అతను రోజు పోరుమామిళ్ళ ఇంటికి పోయి పొలము దగ్గరికి అప్పుడప్పుడు వస్తూ ఉన్నానని అయితే గత నాలుగు రోజుల క్రితం మూడవ తారీఖున గుర్తుతెలియని కొందరు కొత్త వ్యక్తులు వచ్చి అరటిపంటను నాశనం చేశారని సుమారు 53 అరటి చెట్లు నరికి వేశారని వీటి విలువ సుమారు 50,000 ఉంటుందని కలసపాడు ఎస్ఐకి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారిస్తున్నామని ఎస్సై ఎల్ తిమోతి తెలిపారు.

## ప్రభుత్వ పథకాలపై కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాల పథకాలపై కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు గురువారం ఎర్రగుంట్ల మండల పరిధిలోని పొట్లదుర్తి గ్రామ పంచాయతీ లో పర్యటించారు గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ పథకాల అమలు, అధికారుల పనితీరు పరిశీలించారు. గ్రామ పంచాయతీలో మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేసిన పనులను, సామాజిక పెన్షన్లు పీఎం జేఏవై పథకము క్రింద కట్టించిన ఇళ్ళను పరిశీలించారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో వెంకటరమణయ్యతో పాటు మండల స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లూరులో మహిళపై దాడి

### మహిళను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని ఇల్లూరు గ్రామంలో నివాసముండే లక్ష్మీదేవి అనే మహిళపై ఆ గ్రామానికి చెందిన నరేంద్ర అనే వ్యక్తి దాడి చేసి గాయపరిచారు. కలమల్ల పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇల్లూరు గ్రామానికి చెందిన వినాయక ఉత్సవాల్లో భాగంగా వినాయక చవితి పండుగ సంబంధించి చందాలు రాబట్టడానికి నరేంద్ర అనే వ్యక్తి ఇంటింటికి బయలుదేరారు. అదే సమయంలో లక్ష్మీదేవి ఇంటికి వెళ్లి చందాలు అడుగుగా వారిద్దరి మధ్య చిన్నపాటి గొడవ జరిగింది. అనంతరం నరేంద్ర అనే వ్యక్తి తర్వాత లక్ష్మీదేవి ఇంటి వద్దకు వెళ్లి గొడవ పడి లక్ష్మీదేవిని కర్రతో తలకు కొట్టాడు. తలకు బలమైన గాయం కావడంతో వెంటనే స్థానిక పొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. బాధితురాలు లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నరేంద్ర పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కలమల ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి తెలియజేశారు.

**మాజీ ఎమ్మెల్యే పరామర్శ**

ఈ విషయం తెలుసుకున్న వెంటనే జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి వెంటనే పొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీదేవి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లూరు గ్రామంలో అధికారంను అడ్డం పెట్టుకొని కూటమి నాయకులు మహిళలపై విచక్షణ రహితంగా దాడి చేస్తున్నారని విమర్శించారు. అధికారం అడ్డం పెట్టుకొని పాత కక్ష్య లను మనుసులో పెట్టుకొని ఇండ్ల మీద దాడి చేయడం మంచి పద్ధతి కాదని ఆయన ఈ సందర్భంగా ఖండించారు.


## బాధ్యతగా విధులు నిర్వహించండి

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి గురువారం నగరంలోని పలు సచివాలయాలను తనిఖీ చేశారు అందులో భాగంగా అల్మాస్పేట సచివాలయం ను తనిఖీ చేశారు. సచివాలయంలో సెక్రటరీల అటెండెన్స్ ను పరిశీలించి వ్యక్తిగత పనులపై వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు, పి4 గురించి సమాచారం అడిగి తెలుసుకున్నారు. సచివాలయం పక్కనే ఉన్న బ్రిడ్జి ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచాలని అధికారుల ను ఆదేశించారు. బ్రిడ్జికి ఇరువైపులా గ్యాంగ్ వర్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు, సచివాలయం ఉద్యోగులు విధులకు క్రమం తప్పకుండా సమయానికి రావాలని ఆదేశించారు, విధులకు హాజరు కాని వారి పైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. అలాగనే నగరంలో లేఅవుట్ లు ను పరిశీలించి. మౌలిక వసతులు కల్పించాలని. అనుమతులకు విరుద్ధంగా వేసిన లేఔట్లను ఎల్.ఆర్.ఎస్ ద్వారా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు,



# మానవతా సంస్థకు బాడీఫ్రీజర్‌ని ఉచితంగా అందిస్తా

## వైకాపా రాష్ట్ర నాయకులు ఇ. వి.మహేశ్వర రెడ్డి



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** మానవతా సంస్థ చేస్తున్న ప్రజాసేవా కార్యక్రమాలు మనస్సుని హత్తుకొంటున్నాయని మానవతా సంస్థకి బాడీ ఫ్రీజర్ ని వితరణగా అందించనున్నట్లు వైకాపా రాష్ట్ర నాయకులు ఇ. వి. మహేశ్వర రెడ్డి ప్రకటించారు. గురువారం ఖాజీపేట సాయిబాబా గుడిలో మానవతా సంస్థ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ జి.సాంబశివరెడ్డి మాట్లాడుతూ మానవతా సంస్థ చేసే కార్యక్రమాలు పవిత్రమైనవని, దైవికమైనవని కొనియాడారు. మానవతా సంస్థ వ్యవస్థాపకులు ఎన్. రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ విలువలు తరిగిపోతున్న నేటి సమాజంలో మానవతా సంస్థ సాటి మానవునికి తోడ్పలాలనే ఉద్దేశ్యముతో ఈ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, దుఃఖ సమయంలో ఉన్న అభాగ్యుని కలిగిన 10 కన్నీటిబొట్లలో ఒక కన్నీటి బొట్టు నైనా తుడవడమే మానవతా ధ్యేయం అని తెలియజేశారు. సంస్థ కడప జిల్లా చైర్మన్ డాక్టర్ అవటాల రామాంజుల రెడ్డి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా కష్టాలలో ఉండే అభాగ్యులను వెన్ను తట్టి ప్రోత్సహించడమే మానవతా ధర్మం అని తెలియజేశారు. సెంట్రల్ కమిటీ డైరెక్టర్ రాటాల గోపి మాట్లాడుతూ విలువలతో కూడిన సమస్త మానవతా సంస్థని, విలువలను పునరుద్ధరింపజేసి సమ సమాజ స్థాపన మానవతా ధ్యేయమని . చెప్పారు. వైకాపా రాష్ట్ర నాయకులు ఇరగం రెడ్డి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో మానవతా సంస్థ ఆవశ్యకత ఎంతగానో ఉందని తెలియజేస్తూ సాటి మానవునికి కష్టకాలంలో చేయి అందించాలని ఉద్దేశంతో పలు సేవలను అందిస్తున్న ఈ సంస్థకు బాడీ ఫ్రీజర్‌ను ఉచితంగా అందజేస్తానని ప్రజల హర్ష ద్వానాల మధ్య తెలియచేశారు. పూసల కొట్టాలకు చెందిన కృష్ణమూర్తి 25 వేల రూపాయలు విరాళం సంస్థకు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ మాజీ డిస్టిక్ బేటరీ కమిటీ అధ్యక్షుడు, వైకాపా నాయకులు ఇవి మహేశ్వర్ రెడ్డి, ఖాజీపేట సిపిసి ఛానల్ పైడేల జయచంద్రారెడ్డి , డాక్టర్ సి సుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఇరగంరెడ్డి కృష్ణారెడ్డి, పి సుబ్బరాయుడు, డాక్టర్ సుబ్బిరెడ్డి, రెడ్డెం సుబ్బారెడ్డి, కొర్ర సుబ్బా రెడ్డి, తవ్వా సుబ్బారెడ్డి, సాహిత్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సంజీవరెడ్డి, రెయిన్బో స్కూల్ కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి, చైతన్య స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# లింగాలలో నులిపురుగుల నివారణ పోస్టర్లు విడుదల



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లింగాల ప్రాథమిక వైద్యశాలలో 12-08-2025 నాడు జరగబోయే జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవము సందర్భముగా గురువారం మండల డెవలప్మెంట్ అధికారి శ్రీనివాసుల రెడ్డి అధ్యావరములో మండల వైద్యాధికారి, డాక్టర్. డి. ప్రసన్న కుమార్, మాట్లాడుతూ కడుపులో కనిపించే నులిపురుగులు రేగుల్లో చేరడం అనేది ఒక ప్రాధాన్య సమస్య కలుస్తా ఆహారం, నీరుతో పాటు ఇతర కారణాలవల్ల కూడా శరీరంలోకి పురుగులు క్రమిస్తాయి. పొడుగైన పురుగులు కనిపించడం వీటివల్ల పొత్తికడుపు నొప్పి, మలద్వారం వద్ద దురద వంటివి వీటి ప్రధాన లక్షణాలు ఈ లక్షణాలను పరిశీలించిన తర్వాత రోగ నిర్ధారణ చేస్తారు. కడుపులో కనిపించే ఈ నూలిపురుగులను (గ్యాస్ట్రిక్ వార్మ్స )అని కూడా అంటారు. వీటిలో ఏలిక పాములు (రౌండ్ వార్మ్స్)పట్టిపురుగులు (ఫ్లాట్ వార్మ్స్) నారి కురుపు పురుగులు ( టేప్ వార్మ్స్) అనే రకాలు ఉంటాయి. వీటిలో ఒక్కొక్కటి ఒక్కొక్క రకమైన లక్షణాలు కలిగి ఉంటుంది. మన ఆరోగ్యంపై ఇవి చూపించే ప్రభావాలు వాటి జీవిత చక్రాలు కూడా వేరువేరని ఆయన వివరించారు. అలాగే ప్రోగ్రాము కు సంబంధించిన పోస్టర్స్ ఆయన వీడుదల చేసినారు. ఈ కారక్రమములో మండలం ఆఫీస్ సభ్యులు మరియు పీ. హెచ్. సి సభ్యులు పి హెచ్ న్, కుసుమ కుమారి, సూపెర్వైజర్ హాసియా బేగం,ఏ న్ ఎం, ఆదిలక్ష్మి మరియు ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పట్టపగలే చోరీకి యత్నం..



(మొదటి పేజీ తరువాయి)

టంగుటూరు గ్రామంలో గురువారం ఉదయం12 గంటల ప్రాంతంలో ప్రధాన రోడ్డులో ని ఇంట్లో దుండగుడు చోరీకిపాల్పడడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు రైతు నంద్యాల వెంకటసుబ్బయ్య గ్రామానికి దూరంగా ఉన్న సచివాలయం వద్ద పని నిమిత్తం వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోగా అప్పటికే ఇంటి తలుపులు మూసివేసి దుండగుడు ఇంట్లో ఉన్న ఇనుప బీరువాను పగలగొట్టే పనిలో ఉండడం గమనించడం జరిగింది దుండగుడు రైతు వెంకటసుబ్బయ్య పై ఇనుప రాడ్ తో దాడికి పాల్పడ్డాడు దుండగుడిపై వెంకటసుబ్బయ్య పెనుగులాడి అతను పారిపోకుండా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు రావడం జరిగింది చోరీకి పాల్పడిన దుండగుడిని గ్రామస్తులు చాకచక్యంగా పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు తీవ్రంగా తలపై గాయాలైన రైతు వెంకటసుబ్బయ్యను చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్య చికిత్స కోసం కర్నూల్ లోని ఆసుపత్రికి తరలించారు రైతు వెంకటసుబ్బయ్య భార్య 10 ఏళ్ల క్రితం మృతి చెందిందిఇద్దరు కుమారులు ఉన్నారు ఒక కుమారుడు విజయవాడలో ఉన్నత విద్య అభ్యసిస్తుండగా మరొక కుమారుడు రాజుపాళెంలోని ప్రైవేట్ పాఠశాలలో విద్యను కొనసాగిస్తున్నాడు ఆ ఇంట్లో వెంకటసుబ్బయ్య ఆయన చిన్న కుమారుడు నివాసం ఉంటున్నారు.సంఘటన స్థలాన్ని ప్రొద్దుటూరు రూరల్ సీఐ బాల మద్దిలేటి రాజుపాళెంఎస్ఐ వెంకటరమణ ఏ ఎస్ ఐ సిద్దయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించారు చోరీకి పాల్పడిన దుండగుడు దువ్వూరు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి మహమ్మద్ రఫీ గా పోలీసులు గుర్తించినట్లు సమాచారం గతంలో నిందితుడు చాలా చోట్ల చోరీలు చేసినట్లు దుండగుడుపై వివిధ పోలీస్ స్టేషన్లో చాలా కేసులు నమోదైనట్లు తెలిసింది

## బొప్పాపురం వాసి అనుమానాస్పద మృతి

### కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి

**పోరుమామిళ్ల,మేజర్‌న్యూస్:** కడప జిల్లా పోరుమామిళ్ల మండలం బొప్పాపురం గ్రామంలో నివాసం ఉంటున్న ఎస్సీ కులానికి చెందిన మీసాల వెంకటేష్ వయసు 49 సం"లు అను అతను గురువారం ఉదయం చెన్నారెడ్డిపేట గ్రామానికి చెందిన సిద్దమూర్తి శివారెడ్డి పొలంలో కూలి పనికి వెళ్లి ప్రక్కన పొలంలో సిద్దమూర్తి గురివిరెడ్డి కి చెందిన పొలానికి వేసిన సోలార్ కరెంట్ తీగలు తగిలి గాని, మరే ఇతర కారణాలతో గాని చనిపోయి ఉంటాడని మృతుడి కుమారుడు మీసాల తరుణ్ కుమార్ ఫిర్యాదు మేరకు పోరుమామిళ్ల ఎస్సై.కొండా రెడ్డి కేసు నమోదు చేశారు.

# ఇంటింటా ప్రచారంలో సీఎం రమేష్ నాయుడు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఈనెల 12వ తారీకు జరగనున్న జడ్పిటిసి ఎన్నికలలో బీటెక్ రవి సతీమణి లతారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీఎం రమేష్ నాయుడు కూటమి సభ్యులతో కలిసి ఇంటింటా ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్య క్రమంలో భాగంగా గురువారం పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా కనంపల్లె గ్రామంలో టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డికి మద్ద తుగా సీఎం సురేష్ నాయుడు,బి.టెక్ రవి కుమారుడు రామిరెడ్డి ,నల్లపోతు నాగరాజు, పుష్పనాథ్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి తో కలిసి ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఓటర్లను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి , శేషా రెడ్డి లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జల గాలంటే చంద్రబాబు నాయుడు తోని సాధ్యమవుతుందని, గత ప్రభుత్వ పాలనలో ప్రజలు విసికెత్తిపోయారని, ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథ కాలను ప్రతి ఇంటింటికి వివరిస్తూ, అభివృద్ధి పాలనకు సహకరించాలని గ్రామ ప్రజలను అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమాలు కొనసాగించారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఫీవర్ లార్వా సర్వేలో భాగంగా పర్యటన

## ఆరోగ్య సహాయకుడు జనార్ధన్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నీలపురం గ్రామం నందు ఫీవర్ లార్వా సర్వేలో భాగంగా ఇంటిలోని నీటి నిలువలు మరియు ఇంటి ప్రాంగణంలో పడేసిన టైర్లు, మూతలు, కుండలు, డబ్బాలు, టెంకాయ చిప్పలు లోని నీటి నిలువల యందు లార్వా సర్వే జరిపి అబేట్ పిచికారితో కుటుంబంలో ఎవరికైనా జరాలు ఉన్నాయా బాగా లేకుంటే హాస్పటల్ ఎవరైనా వెళ్ళినారా,అని తెలుసుకోవడం జరిగింది. ఇంటి ప్రాంగణంలో పరిశుభ్రంగా ఉంచుకోండి, దోమ వలన ఆరోగ్య సమస్యలు వస్తాయి, వానకాలం వచ్చింది కాబట్టి దోమతెరలు వాడండి. ఆరోగ్యమే మహాభాగ్యం , అలాగే అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి వంట చేయు పదేశాన్ని నీటి నిలువలను మరియు పిల్లల యొక్క ఆరోగ్య వివరాలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకుడు జనార్ధన్ రావు, సి హెచ్ ఓ, ఇలవరసి, ఏఎన్ఓ శివకుమారి, ఆశా వర్కులు లక్ష్మీదేవి, కుమారి, అరుణ, పాల్గొన్నారు.

# పెద్ద గుడాల హై స్కూల్ లో పాత విద్యార్థుల గెట్ టుగెదర్

లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలోని పెద్ద కుడాల పాఠశాలలో పాత విద్యార్థుల 2008-2009 ఎస్ఎస్సి, చదివిన బ్యాచ్ పూర్వ విద్యార్థుల తరఫున ప్రసన్న సాఫ్ట్వేర్ ఇంజనీర్ అక్కులు గారి పల్లె గ్రామ నివాసి పాఠశాలకు దాదాపు 22 వేల రూపాయలు విలువచేసే మొబైల్ ఆమ్ప్లిఫైర్ మరియు బాలికల టాయిలెట్స్ లోకి అవసరమైన ఇన్సినేటర్ బహుకరణ చేయడం జరిగింది. ఆ బ్యాచ్ విద్యార్థుల తరఫున ప్రసన్నను వారి భర్త అమర్నా పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి సన్మానించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ 2 రామకృష్ణయ్య, ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు వాసుదేవ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ దేవరాయకు శ్రీనివాసరెడ్డి ఘన నివాళి



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** శ్రీకృష్ణ దేవరాయలు 516వ జయంతిని పురస్కరించుకొని, బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆయన విగ్రహం వద్ద నిర్వహించిన పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి పాల్గొని శ్రీ కృష్ణ దేవరాయ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల పాలన సువర్ణ పాలనగా కొనసాగిందని, రాయలసీమ రతనాల సీమగా విరాజిల్లిందని చెప్పారు. రైతుల సంక్షేమానికి ఎనలేని కృషిచేసి, సాగు నీటిని అందించేందుకు ఎన్నో చెరువులు తవ్వించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యానివాక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, బలిజ సంక్షేమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** కడప నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు ఆర్థిక సాయంగా ప్రభుత్వం అందించిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ,10,03,933 విలువగల ఆరు చెక్కులు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి గురువారం ఆమె గురువారం లబ్ధిదారులకు అందించారు.

## సాయినాధునికి ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో శ్రావణమాసం గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామి వారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహ్ర సనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలం కారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయి బాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్య క్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగు తోందని తెలియజేశారు . అనంతరం భక్తు లకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిపాడు గ్రామంలో శ్రీ రామ సేవా సమితి ఆధ్వర్యంలో వరలక్ష్మీ వత్రం వేడుకలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** గుడిపాడు గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ రామాలయ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురు వారం వారు మాట్లాడుతూ నేడు శుక్రవారం సాయంత్రం 5-00 గంటల నుండి శ్రీరామాలయం, గుడిపాడు గ్రామంలో వరలక్ష్మి వ్రతం పూజలో పాల్గొను వారు టెంకాయ, పసుపు, కుంకుమ, 2 విస్తరాకులు, 10 తమలపాకులు, 4 వక్కలు, 1/2 కేజి బియ్యం, కలశం చెంబు, కలిశానికి టెంకాయ, 4 పండ్లు, కర్పూ రము, అగరబత్తి, అగ్గిపెట్టె, విడి పూలు, 1 మూర పూలు, 1 రవిక పిసు, దక్షిణ తాంబూలం తెచ్చుకోగలరు అని కమిటీ సభ్యులు తెలిపారు.

# పులివెందుల చుట్టూ మూడు చెక్ పోస్టులు ఏర్పాటు

**గ్రామాల పరిదిలో మరో ఆరు చెక్ పోస్టులు - ఇరు వర్గాల పార్టీ నాయకులపై కేసు నమోదు - డి.ఎస్.పి మురళి నాయక్**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఈనెల 12వ తారీకు జరగనున్న జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఘర్షణలు చోటు చేసుకోకుండా ముందస్తుగా పులివెందుల చుట్టూ మూడు చెక్ పోస్టులు ఏర్పాటు,గ్రామాల పరిదిలో మరో ఆరు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ఇరు వర్గాల పార్టీ నాయకులపై కేసులు నమోదు చేయడం జరిగిందని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ పేర్కొన్నారు ఈ సందర్భంగా డిఎస్పి మురళి నాయక్ పత్రికాముఖంగా మాట్లాడుతూ జెడ్పీటిసి ఉప ఎన్నికల సందర్భంగా పులివెందుల చుట్టూ మూడు చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, అదేవిధంగా గ్రామాల పరిదిలో మరో ఆరు చెక్ పోస్టులు చేశామని, పార్టీల అభ్యర్థులు ప్రచారంలో పోలీసు భద్రత కల్పిస్తున్నామని, పోలీసులకు సమాచారం ఇవ్వకుండా ఎన్నికల ప్రచారం నిర్వహించడం వల్ల నల్లగొండువారిపల్లెలో ఘర్షణ వాతావరణం నెలకొందని, అదేవిధంగా బుధవారం జరిగిన ఘర్షణలో టిడిపి కార్యకర్త ధనుంజయ ఫిర్యాదుతో వైసిపి నేతలు రామలింగారెడ్డి, హేమాద్రి రెడ్డి తో మరి కొందరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశామని, వైసిపి నేత రామలింగా రెడ్డీ ఫిర్యాదుతో టిడిపి నేతలపై కేసు నమోదు చేయడం జరిగిందని, ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ర్యాలీ నిర్వహించిన వైసిపి నేతలపై కేసు నమోదు చేశామని,అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, చిన్నప్ప, బయపు రెడ్డి,ఎంపి రాఘవ రెడ్డితో పాటు మరో 150 మంది పై కేసు నమోదు చేయడం జరిగిందని, టిడిపి నేత విశ్వనాధ్ రెడ్డి ఫిర్యాదు తో వైయస్ భాస్కర్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఎంపి పిఏ రాఘవ రెడ్డి, గంగాధర్ రెడ్డి లపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఏది ఏమైనప్పటికీ ఈనెల 12వ తారీకు జరగబోవు జడ్పిటిసి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు అన్ని విధాల కృషి చేస్తామని డిఎస్పి మురళి తెలిపారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

## హెచ్ ఐ వి స్థితి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

**ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** హెచ్ ఐ వి స్థితి ప్రతి ఒక్కరు తప్పకుండ తెలుసుకోవాలి అని ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో గురువారం రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు ఎన్ ఎస్ ఎస్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య అవగాహనా సదస్సు కార్యక్రమం లో ఐసీటీసీ కౌన్సిలర్ మాట్లాడుతూ హెచ్ ఐ వి, ఎయిడ్స్ పట్ల అప్రమత్తం గా ఉండాలని, యువత ఎక్కడ ఎలాంటి చిన్న, పెద్ద సమావేశం అనే తేడా లేకుండా హెచ్ ఐ వి గురించి చర్చించుకోవాలని హెచ్ఐవి తో పాటు సుఖ వ్యాధులు, క్షయ వ్యాధుల గురించి వివరిస్తూ ఆ వ్యాధుల లక్షణాలు, సోకే మార్గాలు, సోకని మార్గాలను అలాగే తీసుకోవలసిన జాగ్రత్తలు, వివరించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ బాలనారాయణ మాట్లాడుతూ హెచ్ఐవి సోకక ముందే హెచ్ఐవి పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కాబోయే తల్లులు మీరంతా ఆరోగ్యంగా ఉండాలంటే జంక్ ఫుడ్, ఫాస్ట్ అలవాటు మానుకుని, నిత్యం పోషకాలతో కూడిన పౌష్టికాహారం తీసుకొంటూ ప్రతిఒక్కరు ఆరోగ్యం గా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ కో. ఆర్డినేటర్ శ్రీనివాసులు,రెడ్ రిబ్బన్ క్లబ్ కో.ఆర్డినేటర్ శ్రీనిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణదేవరాయల పట్టాభిషేకం మహోత్సవం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** శ్రీకృష్ణదేవరాయలు 516 వ పట్టాభిషేక ఉత్సవాలు సాగినేల శ్రీని వాసుల ఆధ్వర్యములో గురు వారం నగరంలోని శ్రీకృష్ణ దేవరాయ సర్కిల్ నందు నిర్వహి ంచారు. శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి, జనసేన నాయకుడు తుంగా రమణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశభాష లందు తెలుగు లెస్స అని పలికిన శ్రీకృష్ణదేవరాయలు విజయనగర సింహా సనం అధిరోహించి నేటికీ 516 సంత్సరాలు పూర్తయ్యాయి. అందుకే ఆ మహనీయుడిని తలుచుకుంటూ ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామని తెలిపారు. చిత్తూరు జిల్లా చంద్రగిరి దగ్గరలోని దేవకీపురంలో నాగ లాంబ, 1471 జనవరిలో నరసనాయక దంపతులకు శ్రీకృష్ణ దేవరాయలు జన్మించి ఉంటారన్నది చరిత్రకారుల భావన అన్నారు. శ్రీకృష్ణదేవ రాయలు విజయనగర చక్రవర్తి. ఇతను ఇరవై సంవత్సరాల వయసులో 1509 ఫిబ్రవరి 4న విజయనగర సింహాసనాన్ని అధిష్ఠించాడు. రాయల పాలనలో విజయ నగర సామ్రాజ్యము అత్యున్నతస్థితికి చేరుకున్నదన్నారు. కృష్ణరాయలను తెలుగు, కన్నడ ప్రజలు భారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తులలో ఒకడిగా అభిమానిస్తారన్నారు. ఆంధ్ర భోజుడుగా, సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా, కన్నడ రాజ్య రమారమణగా అతడు కీర్తించబడినాడన్నారు

# ఇంటింటా ప్రచారంలో పులివెందుల కాంగ్రెస్ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండలం జెడ్పిటిసి ఉప ఎన్నికలలో బాగంగా కాంగ్రెస్ అబ్యర్తి శివకళ్యాణ్ రెడ్డి హస్తం గుర్తు బ్యాలెట్ నంబర్ 3 మీద ఓట్లు వేయాలంటూ పులివెందుల మండల పరిధిలోని అచ్చివెల్లి,ఎర్రి పల్లి గ్రామ పంచాయతీ ఓటర్లను పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి ,జమ్మలమడుగు ఇంచార్జి శివమోహన్ రెడ్డి,కడప జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ పీర్ లు ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పులివెందుల కాంగ్రెస్ ఇంచార్జ్ ద్రో కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతు రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం అని, మొయిళ్ళ శివ కళ్యాణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పై ఓటు వేసి ఘన మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ, కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ రుణాల మాఫీ,పంటల బీమా సక్రమంగా అమలు కావడం, ఇన్పుట్ సబ్సిడీ సకాలంలో ఇవ్వడం,రైతులకు ఉచిత విద్యుత్తు,పావలా వడ్డీ రుణాలు, సున్నా వడ్డీ రుణాలు తదితర పథకాల వల్ల వ్యవసాయం గిట్టుబాటు అయ్యేది.రైతుల ముఖాలలో సంతోషం కనిపించేది.వ్యవసాయం పండుగ అనేవారు. కానీ దురదృష్ట వశాత్తూ వైకాపా,టిడిపి కూటమి పాలనలో వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదు .అది మామిడి గాని, అరటి గాని ,పొగాకు గాని ,మిర్చి గాని ,పసుపు గాని ఏ పంటకు గిట్టుబాటు లభించడం లేదు .అసలు కొనే వారే లేరు.మళ్ళీ రైతు రాజ్యం రావాలంటే కాంగ్రెస్ రాజ్యం రావాలి. కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే అది పులివెందులతోనే ప్రారంభం కావాలి .పులివెందుల మండల జడ్పిటిసి ఉపఎన్నికతో శివ కళ్యాణ్ రెడ్డిని గెలుపుతోనే కాంగ్రెస్ ప్రభంజనం మొదలు కావాలి అన్నారు. ఈ కార్య క్రమంలో వేంపల్లి మండల అద్యక్షులు రామకృష్ణ,వేముల మండలాద్యక్షులు వెంకటేష్, లింగాల మండ లాధ్యక్షులు శివశంకర్ రెడ్డి, ముద్దనూరు మండలాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి,సోమేశ్వర్ రెడ్డి, పెండ్లిమరి మండలద్యక్షులు మాసు కడప జిల్లా నాయకులు యామయ్య, షామీర్ హుస్సేన్, సిద్ధిక్, ముభారక్, చాన్,రెడ్డి,సుభాన్,సాయి,వినయ్ తదితరులు పాల్గొన్నారు

# ఓటమి భయంతోనే వైసీపీ నాయకుల పై దాడులు

## వైయస్సార్ సిపి రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగ ప్రధాన కార్యదర్శి చీర్ల సురేష్ యాదవ్

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** ఓటమి భయంతోనే కూటమి నాయకులు వైసీపీ నాయకుల పై దాడులకు పాల్పడుతున్నారని వైఎస్ఆర్ సి పి రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ ప్రధాన కార్యదర్శి చీర్ల సురేష్ యాదవ్ అన్నారు.గురువారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై కూటమి నాయకులు రాడ్లతో దాడి చేయడం హేయమైన పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు.పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికవేళ నల్లగొండువారి పల్లె గ్రామంలో పర్యటించి అక్కడ ప్రచారం నిర్వహిస్తున్న తరుణంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైయస్సార్ సిపి నాయకుల పై టిడిపి నాయకులు దాడులకు తెగబడడం అదేవిధంగా వారిని తులముట్టించేందుకు పదక రచన చేయడం బాధాకరమన్నారు.ప్రజాస్వామ్య యుతంగా గెలవలేమని భావించి ఈ విధంగా భయభ్రాంతులకు గురిచేసి కుట్రలు కుతంత్రాలతో గెలవాలనుకోవడం మూర?త్వమని ఇది మంచి పద్ధతి కాదని ఇది ఆటవిక పాలనకు అద్దం పడుతుందని ఆయన కూటమి నేతలకు హితవు పలికారు.ప్రజాస్వామిక బద్ధంగా ఇంటింటికి వెళ్లి ఓటును అర్థిస్తున్న నాయకులను, అడ్డుకునేందుకు అరుపులు, కేకలు వేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ భుజంపై,తలపై విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆయనకు తీవ్ర గాయాల కావడం జరిగిందన్నారు.అలాగే ఆయనకు సంబంధించిన రేంజ్ రోవర్,ఫార్చునర్,స్కార్పియో వాహనాలను సమ్మెటలతో ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు.అంతేకాకుండా ఓ ఇంట్లో వైసిపి నాయకులు ఉన్నారని కారణంగా ఆ ఇంట్లో మహిళలు ఉన్నప్పటికీ ఆ ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పట్టించేందుకు టిడిపి మూకల విఫలయత్నం చేయడం దారుణమని తెలిపారు.అక్కడ గ్రామస్తులు తిరగబడటంతో కూటమి అల్లరిమూకలు వెను తిరిగి వెళ్లడం జరిగిందని ఇంత దారుణంగా రాష్ట్రంలో కూటమి పాలన కొనసాగుతున్నదని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి వేటుగా ఆయన అభివర్ణించారు. కూటమి నేతలు సార్వత్రిక ఎన్నికల ముందు మేనిపె ,స్టోలో పొందుపరిచిన హామీలు అమలు చేయలేకనే ఇలాంటి దౌర్జన్యకాండకు అరాచ కాలకు పాల్పడుతున్నారన్నారు.తమ అరాచకాలతో ఎలాగైనా సరే పోలింగ్ రోజున ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు రాకుండా చేసి ఓటింగ్ క్యాప్చర్ చేసి గెలవాలనే కుతంత్రంతో ఇలా చేయడం జరుగుతుందని ఇది ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన కూటమి వక్రబుద్ధిని ఎండగట్టారు. ప్రజా స్వామ్య పద్ధతిలో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించే విధంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## రిమ్స్ లో రోగుల సహాయకులకు అన్నదానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కీర్తిశేషులు కావేటి పకీర వర్ధంతి సందర్భంగా అమెరికాలో ఉంటున్న వీరి కుమారుడు డాక్టర్ వంశీ కావేటి, కోడలు డాక్టర్ సుష్మ కుటుంబ సభ్యులు వారి ఆత్మ శాంతి కొరకై హిమ వర్షిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కడప రిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స నిమిత్తం వచ్చు రోగుల సహాయకులకు 300 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అన్నదాన కార్యక్రమం లో హిమవర్షిణి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గుండ్లకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని అన్నారు. రిమ్స్ లో 300 మందికి అన్నదానం చేయడం తమకెంతో సంతోషంగా ఉందని ఇందుకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హిమవర్షిణి ఫౌండేషన్ సభ్యులు ఆర్టీసీ కానిస్టేబుల్ గుండ్లకొండ రవి, పుట్టా పురుషోత్తం, వెంకట సురేష్ బాబు, రెడ్డి లక్ష్మణ్, దామోదర్, ఎలక్ట్రిషన్ మధు,గుండ్లకొండ రాఘవేంద్ర, దుర్గ బాబు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరును జిల్లా కేంద్రంగా చేయాలి

## – బిజేపి ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు ను జిల్లా కేంద్రంగా చేయాలని బిజేపి అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిల్లాల పునర్విభజనను సమీక్ష చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి సత్యకుమార్ ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటు చేసిందని, ఈ కమిటీకి రాష్ట్ర బిజేపి శాఖ తరపున తాము ప్రొద్దుటూరు ను జిల్లా కేంద్రం చేయాలని ప్రతిపాదన పంపుతామని, అదేవిధంగా పట్టణంలోని వ్యాపార వర్గాలు, ప్రజలు తదితరులు కూడా ప్రతిపాదనలు పంపాలని పిలుపునిచ్చారు. గత 11 సంవత్సరాల బిజేపి పాలనలోనే ఈ చేనేత దినోత్సవం నిర్వహిస్తున్నామని వివరించారు. కాగా ఆంధ్ర ప్రదేశ్ లో గత వైసీపీ ప్రభుత్వం మాత్రం చేనేతల అభ్యున్నతి కోసం కేంద్రాన్ని ఏ రకంగా కార్యక్రమాలు కోరలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేనేత మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోందని, అదేవిధంగా కేంద్రం మరమగ్గాల ఏర్పాటుకు సబ్సిడీ తో పాటు మిగిలిన మొత్తాన్ని వడ్డీ లేకుండా కానీ, పావలా వడ్డీకి అందిస్తోందని, అప్ డేట్ టెక్నాలజీతో ఎగుమతులకు ప్రోత్సాహం అందిస్తుందని, అత్యాధునిక టెక్నాలజీతో నేతన్నలకు శిక్షణ, ఉపాధి




అవకాశాలు కల్పిస్తోందని వివరించారు. నేతన్నల ఉత్పత్తులకు జీఎస్టీ మినహాయింపు ఇచ్చిందని తెలిపారు. కావున ఆంధ్ర ప్రదేశ్ ను చేనేత వృత్తికి కేంద్రంగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు అల్లూరు శరత్ బాబు, సుబ్రహ్మణ్యం, పల్లా వెంకట సుబ్బయ్య, నాగమళ్ళ నాగరాజు, వద్ది వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ళు ,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జోనల్ మలేరియా అధికారి డాక్టర్ జమాల్ బాషా



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు తమ ఇల్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జోనల్ మలేరియా అధికారి డాక్టర్ జమాల్ బాషా అన్నారు.గురువారం అగాడి లో జరిగిన హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం ని పరిశీలించి ప్రజలకు డెంగీ, మలేరియా జ్వరాల గురించి అవగాహన కల్పించారు. రాత్రి పూట ప్రతి ఒక్కరు దోమ తెరలు వాడాలని చెప్పారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే దోమలు రావని తెలిపారు. ఇంటి ముందు నీరు నిలువ లేకుండా చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ శ్రావణి, సబ్ యూనిట్ ఆఫీసర్ నాగలక్ష్మి రెడ్డి, వరదా రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి అగాడి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను జోనల్ మలేరియా నివారణ అధికారి తనిఖీ చేశారు. అక్కడి ల్యాబ్ ను, రికార్డులను పరిశీలించారు.

# ఆల్బెండజోల్ మాత్రతో ఆరోగ్యం పదిలం

**చాపాడు మేజర్‌న్యూస్ :** ఈ నెల 12వ తేది మంగళవారం జాతీయ నులిపురుగుల దినాన్ని పురస్కరించుకుని చాపాడు మండలంలోని చాపాడు ,నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు . ప్రాథమిక పాఠశాలలు , మాధ్యమిక పాఠశాలలు , ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు మరియు ఉన్నత విద్యాసంస్థలలో ప్రభుత్వ మరియు ప్రైవేటు అనే తారతమ్యం లేకుండా ఆరు నెలల నుండి పంతొమ్మిది సంవత్సరాలలోపు కౌమారులవరకు ప్రతీ ఒక్కరికీ నులిపురుగుల నివారణ కోసం అల్బాన్డజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, డాక్టరు కావ్య మాధురి మరియు మండల విద్యాధికారులు. వంశీ కృష్ణా, రవిశంకర్ తెలియజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల వయస్సు పైన ఉన్న బాల బాలికలకు 400 మిల్లీగ్రాముల పూర్తి మాత్రను రెండు సంవత్సరాల వయస్సు లోపువారికి సగం మాత్రను( 200 మిల్లీ గ్రాములు)ఇవ్వడం జరిగుతుందని తెలియజేశారు ,భోజనానంతరం ఈ మాత్రను ఇవ్వాలని తీయగా ఉండటం వల్ల ఈ మాత్రను చప్పరించి మింగాలని అలాగే విద్యార్థులతో మింగించాలని ప్రజలకు మరియు ఉపాధ్యాయులకు అవగాహన కలిగించడం జరుగుతుందని తెలియజేశారు. 12వ తేది హాజరుకాని విద్యార్థులకు ఈ నెల 20వ తేదీ( మ్యాప్ అప్ డే)నిర్వహి ంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం సంవత్స రానికి రెండుసార్లు అంటే ప్రతీ ఆరునెలలకు ఒకసారి దేశవ్యాప్తంగా



నిర్వహించడం జరుగుతుందని తద్వారా విద్యార్థులలో సామూహిక నులిపురుగుల నివారణకు వీలుకలుగుతుందని వివరించారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వంద శాతం విజయవంతంచేయాలని కోరారు . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గోడపత్రిక లు ఆవిష్కరించారు .ఆశా కార్యకర్తలకు మందులపంపిణీ చేశారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ మహదేవ్ యాదవ్,మండల అభివృద్ధి కార్యాలయ పరిపాలనాధికారి యు.వి.రామానుజం, సిబ్బంది పి.రాజన్న ఆరోగ్య విస్తరణ అధికారి యం రాఘవయ్య, ఆశా నోడల్ పర్సన్ డీ.సుకన్య,సూపర్ వైజర్స్ బాబు రెడ్డి, ప్రసాద్, లక్ష్మి దేవి, భవాని, అంగన్వాడీ సూపర్ వైజర్ సుబ్బరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వై.వీ.యూ.లో జాతీయ చేనేత దినోత్సవం




**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగివేమన విశ్వవిద్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని విశ్వ విద్యాలయ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -9 ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ చేనేత దినోత్సవం లో భాగంగా విభాగ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి నేతన్నల కష్టాలను గుర్తుచేశారు.బ్రిటిష్ కాలంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ వస్త్రాలను ధరించాలని గాంధీజీ పిలుపు ఇచ్చారని తెలిపారు. 2015 లో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ జాతీయ చేనేత దినోత్సవం నిర్వహి ంచాలని, నేతన్న లకు గిట్టుబాటు ధర తో పాటు స్వదేశీ వస్త్రాలను ధరించి ఆదరించాలని సూచించిన విషయాన్ని గుర్తుచేశారు.ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -9 వలంటీర్లు సాంప్రదాయ దుస్తులు ధరించి రాంప్ మీద నడిచి చేనేత వర్గాల గొప్పతనాన్ని తెలియచెప్పారు.ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.


# చేనేతల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడివుంది

– ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** చేనేతల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి వుందని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా తెలిపారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్థానిక ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాక ప్రొద్దుటూరులో టెక్స్టైల్ హ్యాండ్లూమ్ యూనివర్సిటీని తీసుకొని వస్తామని, ఆగిపోయిన అపెరాల్ పార్క్ పనులు పున:ప్రారంభిస్తామని వివరించారు. చేనేత అంటే బ్యాక్ వర్డ్ క్లాస్ నుండి బిసినెస్ క్లాస్ కి తీసుకొని వస్తామని తెలిపారు. చేనేతల అభివృద్ధి కోసం గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లో వున్న సమయంలో కేంద్రంలో అనేక కార్పొరేషన్లు స్థాపించిందని, కానీ స్థానిక నాయకుల అవినీతి కార్యకలాపాలతో చేనేత మోసపోతూనే ఉన్నారన్నారు. యూనిట్ల మరియు క్లస్టర్ల పేరుతో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుందని, దీన్ని అంతం చేయాల న్నారు. ఈ పోటీ ప్రపంచంలో సాంకేతిక నైపుణ్యం అవసరమని, ఒక చేనేత వందల మందికి ఉపాధి కలిగించే స్థాయికి తీసుకొని రావాలి. ఇది సాధ్యం అవ్వాలంటే యూనివర్సిటీ అవసరమని వివరించారు. రాబోవు రోజుల్లో ప్రతి చేనేత కుటుంబాన్ని కలిసి వారి కష్టాలను తెలుసుకుం టామన్నారు. ప్రొద్దు టూరులో వేలాది చేనేతలకు సహకారం అందించి ప్రపంచానికి ఎగుమతి చేసే స్థితికి తీసుకువస్తామన్నారు. మానవాళికి కట్టు బొట్టు సంప్రదాయం నేర్పిన ఘనత నేతన్నదని కొనియాడారు. కానీ ఈ రోజు చేనేతలు అనేక కష్టాలు ఎదురుకుంటున్నారని, ప్రభుత్వాలు కేవలం వారిని ఓటు బ్యాంకుల్లా పరిగణిస్తారని, పేరుకు మాత్రమే పదవులు, అధికారం మరియు అభివృద్ధి శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల శ్రమని దోచుకుంటున్నారని, చేనేతలకు సహకారం అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని దుయ్యబట్టారు. రాబోవు రోజుల్లో చేనేతన్నలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియజేశారు.

# విశ్వనాథ రెడ్డిని పరామర్శించిన వైఎస్ఆర్సిపి నేతలు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి గత 10 రోజులుగా తీవ్ర జ్వరం మరియు నొప్పులతో బాధపడుతూ పోరుమామిళ్లలో చికిత్స తీసుకు న్నారు. కానీ ఆరోగ్యం మెరుగుపడక పోవడంతో ప్రస్తుతం విజయవాడ లోని ఆయుష్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పోరుమామిళ్ల మండల వైఎస్సార్సీపీ నాయకులు రాళ్లపల్లి రవికుమార్, తమ్మిశెట్టి రఘురాములు,హబీబ్ భాషా భూతప్ప, ఆరె రమణయ్య, నాయబ్ రసూల్, కొండారామకృష్ణారెడ్డి, ముడమాల విష్ణువర్ధన్ రెడ్డిలు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకొని, త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పథకాలపై కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాల పథకాలపై కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు గురువారం ఎర్రగుంట్ల మండల పరిధిలోని పొట్లదుర్తి గ్రామ పంచాయతీ లో పర్యటించారు గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ పథకాల అమలు, అధికారుల పనితీరు పరిశీలించారు. గ్రామ పంచాయ తీలో మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేసిన పనులను, సామాజిక పెన్షన్లు పీఎం జేఏవై పథకము క్రింద కట్టించిన ఇళ్ళను పరిశీలిం చారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో వెంకటరమణయ్య తో పాటు మండల స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయ516వ పట్టాభిషేక మహోత్సవం

## తెలుగు భాషకు శ్రీకృష్ణదేవరాయలు చేసిన సేవ మహోన్నతం


**పులివెందుల మేజర్‌న్యూస్ :** తెలుగు భాషకు శ్రీకృష్ణదేవరాయలు చేసిన సేవ మహోన్నతమైనదని అలాగే కవులు కళాకారులకు ఆశ్రయం కల్పించి తెలుగు సాహిత్యానికి ప్రాణం పోసిన మహనీయుడు శ్రీకృష్ణదేవరాయలు అని వక్తలు కొనియాడారు. దక్షిణ భారత దేశంలో అనేక ఆలయాలు నిర్మింప చేసి మన సంస్కృతి సంప్రదాయాలను, అనేక చెరువులు తవ్వించి రైతన్నల కష్టాలను తీర్చిన గొప్ప చక్రవర్తి అని వక్తలు కొనియాడారు. పులివెందుల పట్టణంలో గురువారం శ్రీకృష్ణదేవరాయ516వ పట్టాభిషేక మహోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగు భాషాభిమానులు, బలిజ సంఘం నేతలు, స్థానిక పూలంగల్లసర్కిల్ వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయహో శ్రీకృష్ణదేవరాయ అంటూ నినదించారు. ఈ సందర్భంగా తెలుగు భాషాభి మానులు, పులివెందుల బలిజ సంఘం నాయకులు వెంకట సుబ్బయ్య, ఐటీఐ ఆంజనేయులు, తదితరులు మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు భారత దేశంలో ఎన్నో గుళ్ళు గోపురాలు నిర్మాణం తో పాటు తెలుగు భాష మహోన్నతకు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో పులివెందుల కు చెందిన బలీజ సంఘం నేతలు బత్తల నాగశేకర, నారాయణస్వామి, సుబ్బరాయుడు, గూడూరు జగన్ ,ఓం ప్రకాష్ , అంబక పల్లె బాబు, అనిమల రామ్మోహన్, శ్రీరాములు, మునయ్య, చాగలేటి శీను, ప్రభాకర్,



చలపతి, నారాయణస్వామి, సర్వేషు, ప్రతాప్, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. .అందుల ఆశ్రమంలో అన్నసంతర్పణ. శ్రీకృష్ణదేవరాయ 516వ పట్టాభిషేకం మహోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గీతా మందిరం వద్ద ఉన్న శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో అన్న సందర్భంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, ఆశ్రమ నిర్వాహకులు అనిమేల రామ్మోహన్, పులివెందుల బలిజ సంఘం నాయకులు ఐటిఐ ఆంజనేయులు, ఆంజనేయులు, సుబ్బరాయుడు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీలో తులసిరెడ్డి

– ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమీటీ సభ్యునిగా డా.ఎన్ తులసిరెడ్డి నియామకం అయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర ఇంఛార్జి మాణిక్యం ఠాగూర్ చైర్మన్ గా, 24 మంది సభ్యులతో ఈ కమిటీని బుధవారం ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి.వేణుగోపాల్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రాజకీయాలకు సంబంధించి ఇది అత్యున్నతమైన కమిటీ. దీంతో ఆ పార్టీ నాయకులు తులసిరెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం అధిష్టాన వర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, ఉత్తన్న, అమర్నాథరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో పి. ఫోర్ సర్వేపై సమావేశం

పాల్గొన్న ఆర్డీఓ జాన్ ఎర్విన్



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నాడు కడప ఆర్డీవో జాన్ఎర్విన్ అధ్యక్షతన పి ఫోర్ సర్వే నిర్వహించారు.. ఈ కార్య క్రమంలో బంగారు కుటుంబాలపై మండలంలోని, పంచాయతీ కార్యదర్శులకు, వెలుగు వి.వో.ఏ.లకు సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో మండల తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి, డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పంచాయతీ కార్య దర్శులు అందరూ దాదాపు 96% అంచనా సర్వే పూర్తి చేసి 250 కుటుం బాలు బంగారు కుటుంబాలుగా అర్హత సాధించాయని వీటన్నిటిపై సోమవారం రోజున మళ్లీ వి.వో. ఏ. లతో సచివాలయాల లో సమావేశ నిర్వహి ంచాలని తెలిపారు.. అలాగే బంగారు కుటుంబాలకు మార్గ దర్శ కులను సూచించి ఆ కుటుంబాలను దత్తత తీసుకొనుటకు మ్యాపింగ్ చేయ వలసిందిగా పంచాయతీ కార్యదర్శులను, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

# మీడియా వాస్తవాలను వక్రీకరించడం తగదు

## అత్యుత్సాహం ప్రదర్శించి వక్రీకరిస్తే చట్టప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటాం

## పలు చానల్లకు నోటీసులు జారీ చేసిన పోలీస్ శాఖ

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో నల్లగొండు వారి పల్లి ఘటనపై కర్నూల్ రేంజ్ డి.ఐ.జి కోయ ప్రవీణ్ వివరణ ఇచ్చిన సందర్భంలో ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తూ మీడియా వాస్తవాలను కాకుండా వక్రీకరణ చేసి ప్రసారం చేయడం తగదని జిల్లా పోలీస్ శాఖ గురువారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు సీనియర్ పోలీస్ అధికారులు ఇచ్చిన వివరణను యధావిధిగా, ఉన్నది ఉన్నట్లుగా ఎడిట్ చేయని వీడియో ను కాకుండా చిన్న చిన్న భాగాలుగా విడదీసి స్వప్రయోజనాలకు, ఒక పార్టీకి వత్తాసు పలికేలా వ్యాఖ్యానం చేస్తూ వార్తలుగా ప్రసారం చేయడాన్ని పోలీస్ శాఖ తీవ్రంగా మండిపడింది, సంబంధిత వీడియో పూర్తిగా పోలీస్ శాఖ వద్ద ఉందని, కానీ కొద్దికొద్దిగా కట్, కాపీ, పేస్ట్ చేస్తూ వక్రబుద్ధితో, కుట్రపూరితంగా, వివాదాస్పద వ్యాఖ్యలతో బాధ్యతారహితంగా వ్యవహరించడం తగదు. అవాస్తవాలను వార్తల రూపంలో ప్రసారం చేయడం ద్వారా విద్వేషాలను రెచ్చగొట్టేలా, శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు, పలు చానల్లకు నోటీసులు జారీ చేసిన పోలీస్ శాఖ:ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తూ పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో నల్లగొండు వారి పల్లి ఘటనపై కర్నూల్ రేంజ్ డి.ఐ.జి వ్యాఖ్యలను వక్రీకరిస్తూ ప్రసారం చేసిన వివిధ మీడియా ప్రతినిధులకు, యాజమాన్యాలకు పులివెందుల పోలీస్ అధికారులు నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లోగా నోటీసులకు వివరణ ఇవ్వాలని, లేని పక్షంలో వారిపై చట్టప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగు తుందని గురువారం విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.

# సేవా దృక్పథం ఉంటే సమాజంలో మార్పు సాధ్యం

**యువత సేవా మార్గంలో ముందంజ వేయాలి - మానవత్వంతో మంచి చేస్తే - మనకు మంచి జరుగుతుంది - వైకుంఠ రథం బాడీ ఫ్రీజర్ ప్రారంభోత్సవంలో - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి**



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** యువతలో సేవా భావన పెంపొందించాల్సిన అవసరం ఉందని సేవా కార్యక్రమాలకు యువత ముందుకు రావాలని మానవత్వంతో మంచి చేస్తే కచ్చితంగా మళ్లీ మంచి రూపంలో తిరిగి వస్తుందని కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, వల్లూరు మండల పరిధిలోని అభయాంజనేయ స్వామి గుడి దగ్గర మనం మన గ్రామం సేవ సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన వైకుంఠ రత వాహనము " బాడీ ఫ్రీజర్ ను గురువారం ఉదయం ప్రారంభించిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మనిషిగా మనిషికి సహాయపడటం కన్నా గొప్పదైన మరొక పని లేదు. మానవత్వం చూపిన వారికి భవిష్యత్తులో మంచి జరుగుతుందని పేర్కొన్నారు, ఇంతటి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్న మనం మన గ్రామం సేవాసమితి చైర్మన్ పెంచల్ రెడ్డిని అభినందించారు, ప్రత్యేకత ఏమిటంటే, కీర్తిశేషులు దుగ్గన్న గారి సుబ్బారెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు బాడీ ఫ్రీజర్‌ను సమర్పించడమే. వారి దాతృత్వాం కనబడుతుందని అన్నారు, సేవా దృక్పథం ఉన్న కుటుంబాల వల్లే సమాజంలో మార్పులు సాధ్యమవుతాయని తెలిపారు, మనం మన గ్రామం సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతినెలా ఒక పేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేస్తూ చేస్తున్న సేవా కార్యక్రమాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్న అన్నారు, ఇప్పటి నుండి మూడు నెలలు, నెలకు 10,000 రు చొప్పున మీరు చేస్తున్న ఈ కార్యక్రమానికి నా వంతు సహాయాన్ని అందిస్తాను. మీరు మానవత్వంతో సేవా కార్యక్రమాలు కొనసాగించండి. నేను ఎప్పుడూ మీకు అండగా ఉంటానని తెలిపారు, బాడీ ఫ్రీజర్ ను సహాయార్థంగా అందించిన దాతలను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే, ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సొసైటీ బ్యాంక్ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, వైకుంఠ రత దాతలు, బాడీ ఫ్రీజర్ దాతలు దుగ్గన్న గారి సుబ్బారెడ్డి కొడుకు రమణారెడ్డి భార్య పిల్లలు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, సేవా సమితి సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..


## ముక్కుపచ్చలారని చిన్నారిపై అఘాయిత్యం

**కలసపాడు మండలం గంగాయపల్లెలో ఘటన**



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మూడేళ్ల చిన్నారిపై గంగాయి పల్లి గ్రామానికి చెందిన ముట్టే నరేంద్ర (18) చిన్నారిపై అఘాయిత్యం. చిన్నారిపై అఘాయి త్యానికి పాల్పడ్డ ముట్టి నరేంద్ర అదే గ్రామానికి చెందిన ముట్టే చెన్నయ్య కుమారుడు. సంఘటన మధ్యాహ్నం 1:30 ప్రాంతంలో జరిగిందని తల్లిదం డ్రుల ఆరోపణ. తల్లిదండ్రులు లేని సమయంలో గంగాయి పల్లె లోని స్కూలు సమీపాన ఉన్న కంపచెట్ల లోనికి తీసుకువెళ్లి చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడ్డ మట్టి నరేంద్ర. గంగాయి పల్లె గ్రామానికి చెందిన పిల్ల కతువుల వెంకటరమణ, మౌనిక దంపతుల రెండవ కుమార్తె. అఘాయిత్యానికి గురైన చిన్నారి పేరు వెంకట జోష్ణ. ప్రథమ చికిత్స కోసం పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి చిన్నారిని తరలించిన బంధువులు..సంఘటన ఎవరికి చెప్పుకోలేక తడబడుతున్న చిన్నారి తల్లిదండ్రులు..ఆసుపత్రిలో డాక్టర్ల పర్యవేక్షణలో చిన్నారికి చికిత్స... చేస్తున్నారు పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలోచిన్నారి చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శించి న రాజేంద్రప్రసాద్ పోరుమామిళ్ల ఎస్ఐ కొండారెడ్డి మరియు కలసపాడు పోలీసులు విచారణ చేస్తున్నట్టు తెలిపారు

# ఇంటింటా ప్రచారంలో ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలంలో జడ్పిటిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాలను గురువారం మండల పరిధిలోని నలుపు రెడ్డి పల్లె గ్రామంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, రమేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి, వెంకటరామిరెడ్డి, బలరామిరెడ్డి, మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి, మరియు వైకాపా నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జడ్పిటిసి అభ్యర్థి హేమంత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా గ్రామ ప్రజల ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వంలో జగనన్న అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చెప్పిన పథకాలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని, కూటమి నాయకులు మాయ మాటలు ఎవరు నమ్మవద్దని, టిడిపి నాయకులు చేస్తున్నటువంటి దౌర్జన్యాలు అరాచకాలు ప్రజలంతా గమనించాలని, వైసిపి ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జడ్పీటీ స్థానంలో యువకుడు ఉత్సాహవంతుడు అయినటువంటి హేమంత్ రెడ్డి ప్రజలకు సేవ అందించాలని లక్ష్యంతో ముందుకు రావడం జరిగిందని అతనిని ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమాలను కొనసాగించారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డి సుబ్బిరెడ్డి ఆత్మహత్య ప్రయత్నం వెనుక ఉన్న వాస్తవాలనువెలికి తీయాలి

**అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసిన బాధితులు**



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారి మఠం మండలం లింగాలదిన్నె పల్లె గ్రామంలోని భూమిరెడ్డి సుబ్బిరెడ్డి సోమవారం నాడు ఆత్మహత్య ప్రయత్నం చేయటం అపారక స్థితిలో ప్రొద్దుటూరు నందలి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో గురువారం నాడుజిల్లా అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో సుబ్బిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి జరిగిన సంఘటన గురించి బాధితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ నందు కొంతమందిపై బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి,శివకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి,నారాయణ మాట్లాడుతూ..భూమిరెడ్డి సుబ్బిరెడ్డి ఆత్మహత్య ప్రయత్నం వెనుక ఉన్న వాస్తవం వెలికి తీయాలని అలాగే కొన్ని నెలల క్రితం సుబ్బిరెడ్డి కుమారుడు నాగిరెడ్డి చనిపోయాడని ఈ మరణం వెనక అనేక అనుమానాలు ఉన్నాయని వెంటనే నాగిరెడ్డి మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించాలని సుబ్బిరెడ్డి కుటుంబ సభ్యులైన మహిళల పట్ల గ్రీన్ఫీల్డ్ హైవే రోడ్డుకు సంబంధించి పనులు చేపిస్తున్న సూపర్వైజర్ ఒకతను సుబ్బిరెడ్డి కూతుర్ల పట్ల అనుచితం వాక్యాలు చేశారని,పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకొని వాస్తవాస్తవాలను వెలికితీయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంబంధిత విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకుడు గుర్రప్ప, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర నాయకులు జయవర్ధన్, ఆర్.ఎస్.పి రాష్ట్ర నాయకులు సుబ్బరాయుడు ఆర్.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి, సి.ఆర్.వి ప్రసాద్, లోక్ సత్తా నాయకులు కృష్ణ, సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మండల నాయకులు గోవిందు, హరి అజయ్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, అంజి తదితరులు పాల్గొన్నారు,

# ఎన్నికల బహిష్కరణ కోసమే వైసిపి ముందస్తు ఆలోచలు

**జగన్ మెప్పు కోసమే రెచ్చగొట్టే వ్యాఖ్యలు - వ్యక్తిగత కారణాలతోనే దాడులు - స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిపేందుకు తెలుగుదేశం పార్టీ పూర్తి సహకారం - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలో జరుగుతున్నటువంటి జడ్పిటిసి ఎన్నికలను బహిష్కరణ చేయాలని వ్యూహంతో ముందస్తు ఆలోచనగా గొడవలు లేనిపోని సృష్టిస్తున్నారని, వ్యక్తిగత కారణాలతోనే గొడవలు జరుగుతున్నాయని,స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిపేందుకు తెలుగుదేశం పార్టీ పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా పులివెందులలో జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి వైఎస్ఆర్సిపి నాయకులు అవలంబిస్తున్న వైఖరి విచిత్రంగా ఉందని, వారి వ్యవహార శైలి గమనిస్తుంటే , ఎలాగైనా సరే ప్రభుత్వం మీద పోలీసుల మీద ఏదో విధంగా నెపం మోపి ఏ క్షణమైనా సరే ఎన్నికల నుండి తప్పుకుంటారని పరిస్థితి కనబడుతుందని, పోలీసు వారు తెలుగుదేశం పార్టీ నాయకులకు అనుమతులు ఇచ్చారని, వైకాపా నాయకులు అనుమతులు లేకుండా రావడమే కాకుండా వైయస్ జగన్మోహన్ రెడ్డి మెప్పుకోసం తెలుగుదేశం నాయకులపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం జరిగిందన్నారు. ఈ ఘటనలో ఒకరికొకరు తోసుకోవడం వల్ల క్రిందపడి గాయాలయ్యాయన్నారు. అలాగే ఏదైనా ప్రమాదం సంఘటనలు జరిగినప్పుడు గాయపడిన వ్యక్తులను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలిస్తారని కానీ వైకాపా నాయకులు వారికి సంబంధించిన ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చేతులు కాళ్లు విరిగాయని చెప్పి కట్లు కట్టించి బయట ప్రపంచానికి మాత్రం తెలుగుదేశం పార్టీ నాయకులు దాడులు చేపట్టారని అనడం సిగ్గుచేటు అన్నారు. అలాగే సైదాపురం గ్రామానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి సురేష్ రెడ్డి అనే వ్యక్తిపై వ్యక్తిగత కక్షలతోనే దాడులు జరిపారని ఆయనకు భూ తగాదాలు ఇలా సమస్యలు ఉన్నందువల్ల ఎవరో దాడి చేయడం జరిగిందన్నారు. సురేష్ రెడ్డి తెలుగుదేశం పార్టీ, వైకాపా పార్టీలకు ప్రధానమైన ప్రత్యర్థి అని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జెడ్పిటిసి బరిలోకి దిగాడన్నారు. అలాంటి వ్యక్తిపై ఎవరో దాడి చేస్తే ఆ దాడిని తెలుగుదేశం పార్టీ నాయకులు చేశారు అని నెపం మోపడం ఎంతవరకు కరెక్టో ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ ఘర్షణలు అన్ని రాచమల్లు ప్రసాద్రెడ్డి స్క్రిట్ రాసినట్లుగానే జరుగుతున్నాయని, సతీష్ రెడ్డి ప్రసాద్ రెడ్డి లు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మెప్పు కోసమే పోలీసులు ప్రభుత్వం పై నెపం మోపి ఎన్నికల బరి నుంచి తప్పుకోవాలని చూస్తున్నారన్నారు. వందల మంది వైకాపా నాయకులు ప్రచారం పేరుతో గ్రామాలలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఎలక్షన్లు జరగబోయే ఆరు పంచాయతీలలో నాయకులను, ప్రజలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఎవరుబెదిరించారో చెప్పాలన్నారు. బయట వ్యక్తులు ప్రచారానికి వచ్చి బెదిరించి తెలుగుదేశం నాయకులపై నెపం మోపుతున్నారన్నారు. వైకాపా నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు పోతున్నామని, ప్రజలు కూడా ఎలాంటి భయం పెట్టుకోకుండా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిపేందుకు తెలుగుదేశం పార్టీ కూడా సహకరిస్తుందని పోలీసులు కూడా తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు .ఈనెల 12వ తేదీ జరగబోయే జడ్పిటిసి ఉప ఎన్నికలలో ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఆదరిస్తారని, అత్యధిక మెజార్టీతో లతారెడ్డిని గెలిపిస్తారని ఆయన ఆశ బావ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తూగుట్ల రాఘవరెడ్డి , బొజ్జమైసూరా రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి , శ్రీనివాసులరెడ్డితదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణం లోని, శ్రీకర్ ఫంక్షన్ హాల్ నందు గురువారం దిద్దెకుంట సుబ్బయ్య కుమార్తె వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలకు దిద్దకుంట సుబ్బయ్య ప్రత్యేక ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవితో కలిసి కళ్యాణ వేడుకలకు హాజరై నూతన వధూవరులైన నందిని శివసాయి కుమార్‌లు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం చాలా పవిత్రమైనదని తెలుపుతూ ఆశీర్వచనాలు అందించారు ఈ కార్యక్రమంలో వివాహ బంధు మిత్రులు టిడిపి నాయకులు రాఘవరెడ్డి, మైసూరా రెడ్డి, జ్ఞానేశ్వర్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలోకి భారీ వలసలు చేరికలు

### సైకిల్ గుర్తుకు ఓటు వేసి లతా రెడ్డిని గెలిపించండి
### పార్టీ కదువా కప్పి ఆహ్వానించిన బీటెక్ రవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల తెలుగుదేశం పార్టీలోకి భారీగా వలసలు చేరుతుండడంతో టీడీపీ శ్రేణులు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక వేళా పులివెందుల మండలంలోని ఈ .కొత్తపల్లె గ్రామంలోని బీసీ కాలనిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి 100కుటుంబాలకు పైగా నాయకులు,కార్యకర్తలు పులివెందుల టీడీపీ నేత పుష్పగిరి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో బీటెక్ రవి సమక్షంలో టీడీపీలోకి చేరగా పార్టీ కండువాలు కప్పి బీటెక్ రవి ఘన స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. టీడీపీ శ్రేణులంతా ఐకమత్యంతో జడ్పీటీసీ ఉప ఎన్నికలో పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెజారిటీతో లతా రెడ్డి గెలిపించండి

### మీ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుకు వేయండి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా గురువారం ఎలక్షన్ ఇంఛార్జ్ లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి నియోజవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి సోదరుడు జయభారత్ రెడ్డి , హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా పులివెందుల మండలంలోని పోట్రాయిన్ పేట,కానేపల్లి గ్రామాలలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఓటర్లతో. కూటమి జడ్పిటిసి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ని పోలింగ్ తేదీ: 12.08.2025న సైకిల్ గుర్తుపై ఓటు వేసి మరియు వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగారి. భాస్కర్ రెడ్డి, మద్దూరు. వెంకట్రామిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, కంభల్లే. గంగాధర్ రెడ్డి,చిన్న వెంకట రెడ్డి, అంజి రెడ్డి ,షరీఫ్, సోమేజ్ రెడ్డి, బింగి రెడ్డి , గంగరాజు, రాజ ,చిన్నలక్ష్మణ ,సుబ్బారాయుడు, వెంకటనారాయణ రెడ్డి మహిళా నాయకులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల ఆశపై ఎదురైనా నిరాశ

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పేదల సొంతటి కల ఉన్న ఆశ ఈ కూటమి ప్రభుత్వం నిరాశ పై నీళ్లు చల్లుతోంది సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్నా ఒక్కటంటే ఒక్క ఇల్లు మంజూరు చేసింది లేదని అన్నాడు. గురువారం ఎర్రగుంట్ల మార్క్స్ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల సహాయం అందిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో తీవ్రంగా జాప్యం చేస్తుందన్నారు. ముఖ్యంగా పట్టణాల్లో సొంత స్థలం కలిగి ఉన్న పేదలు వేలాది మంది ఉన్నారు. వీరంతా ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఏదో ప్రభుత్వం నుంచి కొంచెం సబ్సిడీ అమౌంట్ వస్తే, తాము కూడబెట్టుకున్న సొమ్ముతో ఇంటి కల నిజం చేసుకోవచ్చని ఆశగా ఉన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన గడువు మేరకు గత ఏడాది డిసెంబర్ లో హౌసింగ్ శాఖలో పేర్లు నమోదు చేసుకున్నారు. మార్చిలోగా అర్హుల పేర్లతో జాబితా వస్తుందని, ఇల్లు మంజూరు చేస్తామని సంభందిత మంత్రి ప్రభుత్వం ప్రకటించారు. సుమారు ఆరేడు నెలలు అవుతున్నా ఇంతవరకు దానిపై అతీగతి లేదు.



### వేసవి అంతా వృధా..

సాధారణంగా వేసవిలో ఇళ్ల నిర్మాణలు చేపడతారు. ఈ సారి ఇల్లు మంజూరు కాకపోవడంతో ఇళ్ల నిర్మాణలు ఊసే లేకుండా పోయింది. ఫలితంగా ఇళ్ల నిర్మాణం రంగంపై ఆధారపడ్డ బేల్దారి, రాడ్ బెండింగ్,, పెయింటర్లు, పనులు లేక అవస్తలు పడ్డారు. సిమెంట్, స్టీల్ రంగం పై ఆధార్ పడ్డ వారు కూడా ఇబ్బందులు పడ్డారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం వి సుబ్బారెడ్డి, మండల కార్యదర్శి శరత్ కుమార్, చాంద్ బాషా, లీలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వరలక్ష్మీ వ్రతం

### భక్తి శ్రద్ధలతో ఆచరిస్తే వరాలు ఇస్తుంది వరలక్ష్మి మాత



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం. వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య. హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది. వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు. ఈ పూజలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు. ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు. ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ముఖ్యంగా మంచి భర్త, కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు. ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. ఈ రోజున భారతదేశంలో ఐచ్చిక సెలవు దినాన్ని ప్రకటిస్తారు.

#### ప్రార్థన

నమస్తేస్తు మహామాయే శ్రీ పీఠే సుర పూజితే
శంఖచక్ర గదా హస్తే మహాలక్ష్మీ నమోస్తుతే

#### తాత్పర్యం

మహామాయారూపిణి, శ్రీపీఠవాసిని, దేవతలు నిరంతరం సేవించే లోకమాత, శంఖ, చక్ర, గదల్ని ధరించిన మహాలక్ష్మీ దేవి అష్టైశ్వర ప్రదాయిని. అష్ట సంపదల్ని అందించే జగన్మంగళదాయిని. అష్టైశ్వరాల్నీ కలగజేసే అష్టలక్ష్మి రూపాన్నే వరలక్ష్మీ దేవిగా మనం ఆరాధిస్తాం. భక్తితో పూజించినవారికీ, కొలిచినవారికీ కొంగుబంగారమై వరాలనిచ్చే మహాలక్ష్మే వరలక్ష్మి.

#### పురాణ గాథ

స్కాంద పురాణంలో పరమేశ్వరుడు వరలక్ష్మీ వ్రతం గురించి పార్వతీదేవికి వివరించిన వైనం ఉంది. లోకంలో స్త్రీలు సకల ఐశ్వర్యాలనూ, పుత్రపౌత్రాదులనూ పొందేందుకు వీలుగా ఏదైనా ఓ వ్రతాన్ని సూచించమని పార్వతీదేవి ఆది దేవుణ్ని కోరుతుంది. అప్పుడు శంకరుడు, గిరిజకు వరలక్ష్మీ వ్రత మహాత్మ్యాన్ని వివరించాడని చెబుతారు. అదే సందర్భంలో శివుడు ఆమెకు చారుమతీదేవి వృత్తాంతాన్ని తెలియజేశాడంటారు. భర్త పట్ల ఆదరాన్నీ, అత్తమామల పట్ల గౌరవాన్నీ ప్రకటిస్తూ చారుమతి ఉత్తమ ఇల్లాలుగా తన బాధ్యతల్ని నిర్వహిస్తూ ఉండేది. మహాలక్ష్మీదేవి పట్ల ఎంతో భక్తిశ్రద్ధలు కలిగిన చారుమతి, అమ్మవార్ని త్రికరణ శుద్ధిగా పూజిస్తుండేది. ఆ మహా పతివ్రత పట్ల వరలక్ష్మీదేవికి అనుగ్రహం కలిగి, స్వప్నంలో ఆమెకు సాక్షాత్కరిస్తుంది. శ్రావణ శుక్ల పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారాన తనను ఆరాధిస్తే కోరిన వరాలన్నీ ఇస్తానని ఆమెకు దేవదేవి అభయమిస్తుంది. అమ్మ ఆదేశానుసారం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించి చారుమతి సమస్త సిరి సంపదల్ని అందుకుందని ఈశ్వరుడు, గౌరికి విశదపరచాడని పురాణ కథనం. దాంతో పార్వతీ దేవి కూడా ఈ వ్రతాన్ని ఆచరించి, వరలక్ష్మి కృపకు పాత్రురాలైందని చెబుతారు.

#### ఎందుకు ఈ వ్రతం

అష్టలక్ష్ముల్లో వరలక్ష్మీదేవికి ఓ ప్రత్యేకత ఉందంటారు. మిగిలిన లక్ష్మీ పూజలకంటే వరలక్ష్మి పూజ శ్రేష్ఠమని శాస్త్ర వచనం. శ్రీహరికి ఇష్టమైన, పైగా విష్ణువు జన్మనక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణ మాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయంటారు. సర్వమంగళ సంప్రాప్తి కోసం, సకలాభీష్టాలకోసం, నిత్య సుమంగళిగా తాము వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు. దక్షిణ భారతదేశంలో ఈ వరలక్ష్మీ వ్రతాన్ని వివిధ సంప్రదాయాల్లో ఆచరిస్తారు. ఎవరు ఏ పద్ధతులు పాటించినా శ్రీ లక్ష్మిని కొలిచే తీరు మాత్రం అందరిదీ ఒక్కటే!సకల శుభంకరమైన, సన్మంగళదాయకమైన వరలక్ష్మీదేవి పూజ జగదాన ందకరమైనదని భక్తులందరి ప్రగాఢ విశ్వాసం.

#### వరలక్ష్మి వ్రతం పూజ సామగ్రి

పసుపు, కుంకుమ, తమల పాకులు, వక్కలు, అరటి పండ్లు, ఊదు బత్తీలు/దూపం కలికెలు, హారతి కర్పూరము, పసుపు అక్షతలు, పూలు, కొబ్బరి కాయ/కలశం మీదికి, కొబ్బరికాయ అర్చనకు, దీపారాధన కుంది – పెద్దది, దీపారాధన కుంది – చిన్నది, గంధం, గంట, హారతి పళ్లెము, వత్తులు, దీపారాధన నూనె ఆవునెయ్యి, అమ్మవారికి కలశము, అర్చన కలశము, పంచామృతాలు, అమ్మవారికి పీఠము/పీట, ఒక పళ్లెము – దీపారాధన హారతి పళ్లెము ఉంచుటకు, బియ్యముతో ఉన్న చిన్న పళ్లెము పసుపు గణపతికి, ఒక రవికె గుడ్డ, అమ్మవారి అలంకరణ సామగ్రి, వడపప్పు (ఆనవాయితీ ఉంటే), పానకము (ఆనవాయితీ ఉంటే), పతిని పావలా కాసుగా చేసి కుంకుమతో అద్దినవి రెండు వస్త్రాలు, పత్రితో రుద్రాక్షమాలగా చేసి పసుపు/కుంకుమ లతో అలదిన యజ్ఞ ఉపవీతము, అర్చన కలశము ప్రక్కన గిన్నె, ఆచమనమునకు గ్లాసు ప్రక్కన పళ్ళెము, కొద్దిగ ఏలకులు/లవంగాల పొడి, చెంచాలు, కూర్చొను వారికి తగినన్ని పీటలు, నూతన వస్త్రాలు అమ్మవారికి ధరింప దలచితే ప్రత్తి వస్త్రాలు అక్కరలేదు, మామిడి ఆకులు మందిర అలంకరణకు, చిల్లర రూపాయిలు, పన్నీరు లేక గంధము కలిపిన నీరు, నవ సూత్రములు ఎంత మంది పూజకు ఉంటే అంతమందికి తెల్లని దారములు తీసుకొని తొమ్మిది ముడులు వేసి కుంకుమలో అలధినవి. పాటకు జ్యోతులు తొమ్మిది బియ్యపు పిండి బెల్లముతో కలిపి చేసినవి, నానబోసిన శనగలు,

#### వ్రత విధి విధానం

తొలుత పసుపుతో గణపతిని చేసి పూజించి, కలశం లోనికి వరలక్ష్మీ దేవిని ఆవాహన చేసి, షోడశోపచార పూజ, తరువాత అథాంగ పూజచేయవలెను. దాని తరువాత అష్టోత్తరశతనామ పూజతో నామాలను చదివి, దూప, దీప, నైవేద్యాలను తాంబూలాలని సమర్పించి, కర్పూర నీరాజనం, మంత్రపుష్పం సమర్పించి, మంగళహారతి ఇచ్చి, తోరగ్రంథి పూజ చేసి, తోరబంధన మంత్రం పఠిస్తూ, ఆ నవసూత్రాన్ని కుడిచేతికి కట్టుకొనవలెను. నవకాయ పిండివంటలూ, పండ్లూ మొదలైన వాటిని అమ్మవారికి సమర్పించి. చివరగా వాయనదాన మంత్రం పఠిస్తూ ఒక ముత్తైదువకు తాంబూలం సమర్పిస్తూ ఆమెని మహాలక్ష్మీగా భావించి వాయనమీయవలెను.

#### తోరగ్రంథి పూజ

తొమ్మిది దారపుపోగులతో తొమ్మిది ముడులు వేసి మధ్య మధ్య పంచపుష్పాలను కట్టి దానికి తోరగ్రంథి పూజ చేయవలెను.

ఓం కమలాయై నమ ప్రథమ గ్రంథిం పూజయామి.
ఓం రమాయై నమ ద్వితియ గ్రంథిం పూజయామి.
ఓం లోకమాత్రే నమ తృతీయ గ్రంథిం పూజయామి

# హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాండి

### పీఎస్ఎఫ్, ఏ ఐ బి ఎస్ ఎస్, ఏ ఎస్ వై ఎఫ్ విద్యార్థి సంఘాల డిమాండ్

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర్ నాయుడు కి పిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొడవంటి కంటి నాగరాజు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గురువారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ,ఎస్సీ,ఎస్టీ,బీసీ కడప జిల్లా వ్యాప్తంగా హాస్టల్ వార్డెన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ అలాగే విద్యార్థులకు ప్రభుత్వం కలిపించే సౌకర్యాలు కంటే చాలా దారుణంగా ఉన్నాయని ఎస్సీ,ఎస్టీ హాస్టల్ నుందు కనీసం వారికి పెట్టె ఆహారంలో పురుగులు వస్తున్నా సందర్భంలో పట్టి పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా కొనసాగిస్తున్నారు. వారికి వారానికి పెట్టె మెను చూస్తే ఏ ఒక్కటి పెట్టడంలేదన్నారు చికెన్ పెట్టవలసిన దానికంటే చాలా దారుణంగా మారిందని విద్యార్థులు యొక్క గధులలో వర్షం వస్తే నీరు రావడం మరియు కిటికీలకు గ్లాస్ లు కూడ లేని పరిస్థితి అక్కడ ఉన్నటువంటి విద్యార్థులకు దోమల వల్ల విష జ్వరాలు వస్తున్నాయి అదే విధంగా బీసీ హాస్టల్ నందు కరెంటు బోర్డులు విద్యార్థులకు చాలా ప్రమాదకరంగా ఉన్నాయన్నారు



మరియు చాలా బాత్రూం లకు డోర్ లు కూడ లేని పరిస్థితి బీసీ హాస్టల్ యొక్క ప్రహరీ గోడ సైతం పడిపోయి చిన్న పాటి వర్షం వస్తే విద్యార్థుల గధులలో కి నీరు ప్రవేశించి పాములు వంటి విష పురుగులు విద్యార్థులను భయబ్రాంతులకు గురి చేస్తుందన్నారు, జిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా అధికారులు తక్షణమే ఈ సమస్య లు పరిష్కరించాలని, లేనియెడల వ విద్యార్థులతో ఆందోళన చేస్తామన్నారు.

# వివాద భూమిని పరిశీలించిన ఆర్డిఓ చంద్రమోహన్



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎగువ రామాపురం గ్రామపంచాయతీలోని ఇటీవలన టిడిపి వైసిపి నాయకులు ఒకరిపై ఒకరు భూకబ్జాల పై ఫిర్యాదు చేసుకోవడం తెలిసిన విషయమే ఆ విషయంపై బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ మండలంలోని ఎగువ రామాపురం గ్రామ పంచాయతీలోని ఆ భూములను పరిశీలించడం జరిగింది ఆ భూములను త్వరగా విచారించి నివేదిక పంపియాలని ఆయన అన్నారు తర్వాత తాసిల్దార్ కార్యాల యంలోకి వెళ్లి రికార్డులను పరిశీలించడం జరిగింది రెవిన్యూ భూములపై ఏ సమస్యలు వచ్చినా తొందరగా పరిష్కరిం చాలని తాసిల్దారుకు తెలపడం జరిగింది .ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధురవాణి డిటి మోహన్ రాజు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన లక్ష్యంగా పి4 సర్వే

### బంగారు కుటుంబాలను ఎంపిక చేయాలి - కడప ఆర్డీవో జాన్ ఇర్విన్

**వల్లూరు మేజర్‌న్యూస్ :** పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి పిఫోర్ సర్వే ద్వారా బంగారు కుటుంబాలను ఎంపిక చేయాలని కడప రెవెన్యూ డివిజనల్ అధికారి జాన్ ఇర్విన్ మండల స్థాయి అధికారులు సచివాలయం సిబ్బందిని ఆదేశించారు గురువారం మండల కేంద్రమైన వల్లూరులోని మండల పరిషత్ సభా భవనంలో మండల స్థాయి అధికారులు సచివాలయం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా బంగారు కుటుంబాలను గుర్తించాలన్నారు క్షేత్రస్థాయిలో బంగారు కుటుంబాల ఎంపిక ఉండాలని వీలైనంత తొందరగా మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు క్షేత్రస్థాయిలో సిబ్బందికి తగిన మార్గదర్శకం చేయాలని ఆర్డీవో సూచించారు పిఫోర్ కార్యక్రమం ద్వారా సమాజంలోని ఆర్థిక అసమానతలను తగ్గించి పేదలకు మెరుగైన జీవన సదుపాయాలను కల్పించేందుకు కృషి చేయాలి అన్నారు, ఈ కార్యక్రమంలో తహశీల్దార్





శ్రీవాణి, యువోపీఆర్డి శ్రీధర్, ఎంఈఓ ఏఈ లు మండలంలోని వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు..

## జవహర్ నవోదయ ఆరవ తరగతి ప్రవేశమునకు ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానం

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష డిసెంబర్ 2026 కు సంబంధించి ఆరో తరగతి నందు అడ్మిషన్ కొరకు 2025 2026 సంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి ఆన్లైన్లో దరఖాస్తులు కోరడమైనది కావున ఉమ్మడి జిల్లాలో అన్నమయ్య మరియు వైయస్సార్ కడపలోని అన్ని యాజమాన్యంలో ఉప విద్యాశాఖ అధికారులు మండల విద్యాశాఖ అధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని జవహర్ నవోదయ విద్యాలయాల యందు ఆరవ తరగతి నందు ప్రవేశం కొరకు ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరడమైనది దరఖాస్తు చేసుకొనుటకు 13 08 2025 తేదీ వరకు పొడిగించడం అయినది పూర్తి వివరాల కొరకు అను అంతర్జాలం నందు పొందగలరని జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ తెలియ జేయుచున్నారు.

# ప్రభుత్వ సెలవు రోజులలో పాఠశాలలు నిర్వహించరాదు

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని యాజమాన్యముల పాఠశాలల వారికి తెలుపడమేమనగా ప్రభుత్వ సెలవు రోజులలో పాఠశాలలు తెరువకూడదు. ఏలాంటి తరగతులు, ప్రత్యేక తరగతులు మరియు సాయంత్రము 05.00 గంటల తర్వాత కూడా ఎటువంటి ప్రత్యేక తరగతులు నిర్వహించకూడదు. ఉప విద్యాశాఖాధికారులకు మరియు మండల విద్యాశాఖాధికారులకు తెలుపడమేమనగా మీ పరిధిలోని అన్ని యాజమాన్య పాఠశాలలకు ఈ ఉత్తర్వులు పాటించునట్లు పర్యవేక్షణ చేయవలయను. అనుమతి లేని ప్లేస్కూల్ యాజమాన్యములవారికి తెలుపడమేమనగా సోమ వారము అనగా తేది.11.08.2025 నుండి అనుమతులు పొందని ప్లేస్కూల్స్ తెరువకూడదు, తరగతులు నిర్వహించకూడదు.ఈ ఉత్తర్వులు ఉల్లంగించిన పాఠశాలల పై తగు చర్యలు తీసుకొనబడునని శ్రీ డా. షంషుద్దీన్, జిల్లా విద్యాశాఖాధికారి, వై.యస్.ఆర్. జిల్లా కడప వారు తెలియచేయుచున్నరు.

# పారదర్శకంగా ఉచిత ఇసుక పంపిణీ విధానం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఇసుక పంపిణీ విధానాన్ని పార దర్శ కంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశిం చారు. గురువారం స్థానిక కలెక్ట రేట్లోని బోర్డు రూమ్ పాల నందు వర్షాకాలం నేపథ్యంలో ఇసుక లభ్యత , ఉచిత ఇసుక పంపిణీ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష నిర్వహి ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... వర్షాకాల సమయంలో ఇసుక సరఫరా పాయింట్లు నిర్వహించే ఏజెన్సీల కార్యనిర్వాహక ఖర్చుల చెల్లింపు పై చర్చించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రస్తుతం అమలులో ఉన్న రేట్లనే కొనసాగించడానికి నిర్ణయించామన్నారు అయితే, ఏటూరు పి అనంతపురం పూడికతీత (డిసిల్టేషన్ లకు సంబంధించి మరొకసారి పరిశీలించి కమిటీ ముందు నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్న ప్రజా ప్రయోజన వ్యాజ్యమునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇచ్చిన నివేదికల ప్రకారము జిల్లాలో 2021-2024 మధ్య ఇసుక తవ్వకాలు జరిపిన 69 ప్రదేశాలకు గాను అప్పుడు ఇసుక తవ్వకాలు నిర్వహించిన జై ప్రకాష్ వెంచర్స్ మరియు ప్రతిమా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ లకు సంజాయిషీ నోటీసులు జారీ చేయవలసినదిగా తీర్మానించారు. ప్రస్తుతం ఏర్పాటు చేయబడిన జిల్లా స్థాయి టాస్కోఫర్స్‌ను బలోపేతం చేకూర్చే విధంగా మండల స్థాయి టాస్కోఫర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఇసుకపై వచ్చే ఆదాయ వ్యయాలను పర్యవేక్షించడానికి ఒక ఆడిటర్ ను నియమించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, గనులు భూగర్భ శాఖ డిడి శ్రీవెంకట సాయి,సంబదిత ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.